సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 30 జనవరి 2025 : పేజీలు 8


# వికలాంగ పెన్షన్‌లపై తనిఖీ



**కలికిరి మేజర్ న్యూస్ :** మండలంలోని బెడ్ పై ఉన్న వికలాంగ పెన్షన్లను ఎంపీడీవో భానుమూర్తి రావు ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని పల్లవోలు, చీకటి పల్లి, మేడికుర్తి, మర్రికుంటపల్లి, పత్తేగడ, గ్రామాలలో దాదాపు 43 మందిని తనిఖీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రత్యేక అధికారబృందం, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మింగిన భూములను కక్కిస్తాం



- పులిచెర్లలో పెద్దిరెడ్డి 100 ఎకరాలు కబ్జా
- ప్రభుత్వ ధనం లూటీ చేసిన పెద్దిరెడ్డి
- మదనపల్లెలో చెరువును ఆక్రమించి 5 ఎకరాలు కబ్జా
- తిరుపతిలో మఠం భూములు ఆక్రమంచి కల్యాణ మండపం నిర్మాణం
- రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**గడిచిన 5 సంవత్సరాల కాలంలో వైసిపి పాలనలో అనేక భూ దందాలు జరిగాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్‌హౌస్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి పాలన లో మంత్రిగా, సూడో సిఎంగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేదల భూములను బెదిరించి వందల ఎక రాలు భూమిని కబ్జా చేశారని తెలిపారు. కబ్జా చేసిన భూములను కక్కిస్తామని ఆయన తెలిపారు. అన్నమయ్య , చిత్తూరు జిల్లాలో వందల ఎకరాలు పెద్దిరెడ్డి ఆక్రమించారని తెలిపారు. పులిచెర్లలో 100 ఎకరాలు భూమిని ఆక్రమించి ఎస్టేట్ ను నిర్మించి విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. అందులో రికార్డు ప్రకరం 26 ఎకరాలు మాత్రమే ఉన్నాయని మిగతా 74 ఎకరాలు పేదల భూములు, అటవీ భూములు ఆక్రమించారని తెలిపారు. ఫారెస్టు చట్టాలను కూడా తుంగలో తొక్కి వన్య ప్రాణులకు నష్టం కలిగించి ఎస్టేట్ నిర్మించుకున్నారని తెలిపారు. గత 5 సంవత్సరాల

మిగతా 2లో

## తహసీల్దార్ గారు... పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయమా..!





-మీ తీరు ఎక్కడైనా వివాదాస్పదమేనా? -గతంలోనూ ఇదే పరిస్థితి

-సామాన్యుల ఫిర్యాదులకు నో యాక్షన్,,, -టిడిపి వారిపై ఎందుకంత కక్ష,,

-మీతో పేదలకు న్యాయం జరగదు,,, -వైసీపీ ఏజెంట్గా పని చేయాలనుకుంటే కుదరదు,,,

-రాజంపేట తహసీల్దార్ తీరుపై చమర్తి ధ్వజం,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పేదలంటే చాలు ఆమెకు గిట్టదని, పేదలు ఎక్కడైనా ఒక్క సెంటు ఆక్రమించుకుంటే ఆమెకు ఎక్కడ లేని రూల్స్ గుర్తొస్తాయని, తెలుగుదేశం కార్యకర్తలు, సామాన్య ప్రజలు అయితే రాజంపేట తాహసిల్దార్‌కు నిబంధనలు గుర్తొస్తాయని, అందుకే పేదల నోటికాడ కూడు తీస్తూ చిన్న చిన్న రైతులను ఎటువంటి నోటీసులు లేకుండా వారు సాగు చేసుకునే పంటలను ధ్వంసం చేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజంపేట మండలం శేషమాంబ పురంలో టిడిపి కార్యకర్త సంగరాజు వెంకట సుబ్బమ్మ సాగు చేసుకుంటున్నా 133 సర్వేనెంబర్ 3.09 సెంట్ల భూమిలో 800 బొప్పాయి మొక్కలను ఎటువంటి సమాచారం లేకుండా రెవిన్యూ అధికారులు ధ్వంసం చేయడంపై చమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేషమాంబపురం లో ఆయన పర్యటించి టిడిపి కార్యకర్తను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మండలంలో భారీగా భూములు దోచుకు తిన్న బడా నాయకులు జోలికి వెళ్లకుండా, ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోకుండా, కళ్ళ

మిగతా 2లో

## మండల సమావేశం గరం గరం...

-ఎమ్మెల్యే ఎంపీపి మధ్య మాటల తూటాలు

-గత ప్రభుత్వం తీరు పై ఎమ్మెల్యే ధ్వజం

-ఎంఎల్‌ఏ వ్యాఖ్యలు సరికాదంటూ అడ్డుకున్న ఎంపీపీ

-ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామన్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

-స్మశాన ఆక్రమనపై పుల్లంపేట సర్పంచ్ ఫిర్యాదు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** బుధవారం పుల్లంపేట మండలం సర్వసభ్య సమావేశం గరం గరంగా కొనసాగింది. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, పుల్లంపేట ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి మధ్య మాటల తుటాలు పేలాయి. గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే విమర్శలు చేశారు. గత ప్రభుత్వ పాపాలను కూటమి ప్రభుత్వం కడగవలసి వస్తుందని, అభివృద్ధి దిశగా కూటమీ ప్రభుత్వం నడుస్తుంటే గత ప్రభుత్వ వైఫల్యాలు పాపాలుగా వెంటాడుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సమయంలో ఎంపీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదని,పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే అధికారుల వద్ద ఉన్న సమాచారం తీసుకుని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పలు విషయాలపై వారిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పరిష్కార మార్గాలను చూడాలని, వచ్చే సమావేశంలోపు ఈ సమావేశంలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే ఎంపీపీ మధ్య జరిగిన మాటలు కొద్దిసేపు సమావేశాన్ని వేడెక్కించాయి.



**స్మశానంపై ఎమ్మెల్యేకు సర్పంచ్ ఫిర్యాదు**

పుల్లంపేట హిందూ

మిగతా 2లో

## రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయిస్తాం

-జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

**వేంపల్లి మేజర్ న్యూస్:** వేంపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం పనులకు నిధులు కేటాయించినందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు బుధవారం ఆయన వేంపల్లి లోని రోడ్లు పరిస్థితిని టిడిపి పులివెందుల ఇంచార్జ్ తో మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డితో కలిసి పరిశీలించారు రోడ్ల పనులు నిలిచిపోవడంతో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము వల్ల దుకాణాల్లో ఉండలేకపోతున్నామని అనారోగ్య వారిని పడుతున్నారని పనులు నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించాలని బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కలెక్టర్ ను కోరారు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు గండి రోడ్డుకు చెందిన టెండర్లు కూడా పిలవడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు అలాగే రోడ్డుకు చెందిన పాత కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, టిడిపి మండల పరిశీలకు రఘునాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామ ముని రెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, డక్కా రమేష్ ,మహమ్మద్, ఇనయతుల్ల, రజనీకాంత్ రెడ్డి, వేమకుమార్ ,వీరభద్ర, మడక శ్రీనివాసులు, శివ ,డాక్టర్ కరిముల్లా, శేషారెడ్డి, కొండయ్య, భాస్కర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా వలన కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలి : డిసిపియు




**వీరబల్లి, మేజర్ న్యూస్:** సోషల్ మీడియా వలన కలిగే నష్టాలపై ముఖ్యంగా బాలికలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పిల్లల సంరక్షణ యూనిట్ సోషల్ వర్కర్ శైలజ, అవుట్ రిచ్ వర్కర్ సురేష్ లు తెలిపారు. బుధవారం మండలంలోని సానేపాయి గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యారులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా లో వస్తున్న అనేక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేసుకున్నట్లయితే వారికి భవిష్యత్తులో కలిగే ఉపద్రవాలు గురించి చక్కగా వివరించారు. ముఖ్యంగా బాలికలు బాల్య వివాహాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రివేణి, స్కూల్ అసిస్టెంట్ రాదా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఈనెల 31 శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు మండల పురోహితులు, శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆస్థాన పురోహితులు ఏలేశ్వరం .గురు స్వామి శర్మ, అదనపు అర్చకులు ఏలేశ్వరం .బాల గురునాథ శర్మ (బాలు స్వామి) వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు సోమిశెట్టి. మనోహర్ బాబు బుధవారం తెలియజేశారు. కావున ఆర్యవైశ్యులే కాకుండా మండలానికి చెందిన ప్రజలందరూ అమ్మవారి శాలకు వచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది ఆత్మార్పణ దినాన్ని విజయవంతం చేయాలని వారు కోరడం జరిగింది.

## ఇరువురు అరెస్ట్, కల్తీ మద్యం 591 బాటిల్స్ స్వాధీనం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట గ్రామంలో గత రాత్రి కల్తీ మద్యం చేస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఈఎస్ జోగేంద్ర, సిఐ ఎల్లయ్య, నీలకంఠేశ్వర్ రెడ్డి రెడ్ హండ్రెడ్ గా పట్టుకొని మద్యాన్ని మొత్తం స్వాధీనం చేసుకొని ఇరువురిని అరెస్టు చేసినట్లు ఏసి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరాజుపేటకు చెందిన అయ్యప్ప చిన్నంపల్లికి చెందిన వెంకటనారాయణ కల్తీ మద్యం అమ్ముతున్నారని రహస్య సమాచారాన్ని తెలుసుకున్న సందర్భంలో ఎట్టకేలకు రాయచూరు నుండి ఎక్సైజ్ బృందం వారిపై దాడి చేసి 591 కల్తీ మద్యం బాటిల్స్ ను,రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని కల్తీ మద్యాన్ని సీజ్ చేసి, కేసును నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఇందులో ప్రముఖ ముద్దాయిలు తిరుపతికి చెందిన ఆర్ వెంకటరమణ ఇట్లు తెలిపారు. ఈ దాడుల్లో కోడూరు ఎక్సైజ్ సిఐ తులసి, ఎస్ఐ శశిధర్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డి, వరుణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహమును పర్యవేక్షించిన యల్లటూరు



**రాజంపేట, మేజర్ న్యూస్:**రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ప్రభుత్వ బి.సి సమీకృత బాలికల వసతి గృహమును జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారు పర్యవేక్షించి బాలికలకు అందుతున్న అన్ని సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, ముత్యాల చలపతి, బండ్ల నాగరాజ, పూల మురళి, తోట సురేష్, శివశంకరరాజు పాల్గొన్నారు.

## షేక్ మాబున్ని భౌతిక కాయానికి నివాళులర్పించిన ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి టౌన్ కి చెందిన షేక్ గౌస్ భాష సతీమణి షేక్ మాబున్ని (మహబూబ్ జాన్) ఆకస్మికంగా మరణించారని తెలుసుకుని వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను



పరామర్శించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి. ఈ కార్యక్రమంలో ఎన్డిఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు.

## మండల సమావేశం గరం గరం...



**(మొదటి పేజీ తరువాయి)** స్మశాన వాటిక ప్రహరీ గోడను కొందరు వ్యక్తులు కూల్చివేసి నెలలు గడుస్తున్న చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులను వివరణ కోరగా ఇప్పటికే ఆర్ఎస్ఆర్ నందు తోపు పోరంబోకుగా ఉందని, పట్టా ఇచ్చినట్టే ఎటువంటి రికార్డులు లేవని, ఉన్నతాధికారులకు విషయం తెలియజేశామని అధికారులు సమాధానం ఇచ్చారు. స్మశాన విషయంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఈ విషయం తన దృష్టికి వచ్చిందని తప్పనిసరిగా నిబంధన వ్యవహరించి న్యాయం చేస్తామని, ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రాగానే స్మశాన ప్రహరీ గోడను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

## పెద్దిరెడ్డి మింగిన భూములను కక్కిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**కాలంలో అనేక అరాచకాలు సృష్టించి, ప్రజలను భయ బ్రాంతులకు గురిచేసి పేదల భూములను, ప్రభుత్వ భూములను దోచుకున్నారన్నారు. కబ్జాకోరు అయిన ఇలాంటి నాయ కులు మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అంతే కాకుండా పెద్దిరెడ్డి సతీమణి మదనపల్లెలో అధికారులను బెదిరించి చెరువును ఆక్రమంచి 5 ఎకరాల భూమిని కబ్జా చేశారన్నారు. అంతే కాకుండా తిరుపతిలో ఓ మఠానికి చెందిన భూములు ఆక్రనుంచి 4 ఎకరాల్లో కల్యాణ మండ పం నిర్మించి, మరో 9 ఎకరాల్లో ఇంటిని నిర్మించుకున్నార న్నారు. అంతే కాకుండా తిరుపతి, శ్రీకాళహస్తి పట్టణాల్లో కూడా వందల ఎకరాలు కబ్జా చేశారన్నారు. అంతే కాకుండా తంబళ్లపల్లె, పీటీఎం, అంగళ్ల లలో భూములను ఆక్రమించారన్నారు. గతంలో ఖనిజాల శాఖ మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి ఇసుక, సిలికాన్, బాక్సైట్ ను కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలను తరలించ లేదా అని ఆయన ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తనయుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు నీతి నిజాయితీ ఉంటే మింగేసిన భూములను స్వచ్ఛంధగా ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. లేకుంటే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే విధంగా సదూంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కట్టుబట్టలతో కొలనులో మునిగి నేను ప్రభుత్వ భూములను కబ్జా చేయలేదని ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు.

## పేదలకో న్యాయం,, పెద్దల కో న్యాయమా



**(మొదటి పేజీ తరువాయి)**ముందరనే కబ్జాలు కనిపిస్తున్న చర్యలు తీసుకునేందుకు రాజంపేట తాసిల్దార్ కు తీరిక లేదని, కేవలం తమ సొంత భూమిలో పక్కన కొంచెం సాగు చేసుకునేందుకు సాగు చేసుకున్న భూమితో పాటు తమ పట్టా ల్యాండ్ లో ఉన్న స్తంభాలన్నిటిని ధ్వంసం చేయడం చూస్తుంటే రాజంపేట తాహసిల్దార్ ఒక పార్టీకి ఏజెంట్గా పనిచేస్తుందని అర్థమవుతుందని, చెరువులు కుంటలు ఆక్రమించారని ఆధారాలతో సహా ఇస్తే నోటీసులు ఇచ్చి గడువు ఇచ్చారని, కోట్ల రూపాయల విలువైన భూముల దోచుకున్న నోటీసులు ఇచ్చే అధికారులు మరి తమ పొలం పక్కన కొద్దిపాటి భూమిని సాగు చేసుకుంటే ఎందుకు పూర్తి పంటను ధ్వంసం చేశారు అని ఆయన ప్రశ్నించారు. వైసిపి తొత్తుగా తాహసిల్దార్ పనిచేస్తున్నారని, గతంలో పనిచేసిన చోట కూడా ఇలాగే పేదల పొట్ట కొట్టి పెద్దలకు దోచిపెట్టిందని ఆరోపణలు ఉన్నాయని, నేటి నుండి తాహసిల్దార్ అవినీతిని బట్ట బయలు చేస్తామని ఆయన తెలియజేశారు. వైసిపి తొత్తులుగా ఉన్న అధికారులకు అతి త్వరలోనే మంచి బహుమతి అందిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు. రాజంపేట మండల రూరల్ టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. ఉపాధ్యక్షుడు సతీష్ రాజు. మాజీ టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేవూరి వేణుగోపాల్.శేషమాంబపురం టిడిపి నాయకులు సూర్యనారాయణ రాజు. రవీంద్ర రాజు. వెంకట సుబ్బరాజు. వెంకటరామరాజు. తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి.పాండురాజు. తేజాల ఆనంద్. మల్లికార్జున రాజు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగినది.

## కూలీల సంఖ్య పెంచకపోతే కఠిన చర్యలు తప్పవు

### -ఏపీడి మధుబాబు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం లో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల సంఖ్య పెంచి పనులు కల్పించకపోతే కఠిన చర్యలు తప్పవని ఉపాధి హామీ సిబ్బందిని ఏపీడి మధుబాబు హెచ్చరించారు. బుధవారం ఆయన ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సమీక్షలో పాల్గొని పంచాయితీల వారిగా ప్రస్తుత పనిచేస్తున్న కూలీలు, జాబ్ కార్డు కలిగి పనులు కల్పించని వారికి పనులు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి జాబ్ కార్డు కలిగిన వ్యక్తి కి పని కల్పించి వలస నివారణకు సహకరించాలన్నారు.రేపటి నుండే ప్రతి క్షేత్ర సహాయకుడు గ్రామాలకు వెళ్లి ప్రతి జాబ్ కార్డ్ హెూల్డర్ తో కలిసి పనికి రప్పించడానికి కృషి చేయాలని ఇందుకు టెక్నికల్ అసిస్టెంట్లు సహకారం అందించాలని సూచించారు. ఉపాధి హామీలో ఇంకుడు గుంతలు, పురాతన బావుల పూడికతీత, నీటి నిలువ పనులు తోపాటు రైతులకు సంబంధించిన భూగర్భ జలాల పెంపు కు ఉపయోగపడే పనులు కల్పించి వేగవంతం



చేయాలన్నారు. మండలంలో వచ్చే రెండు మాసాల్లో 3.45 లక్షల పదినిదినాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, శేఖరమ్మ, వెంకట రమణ, నాగార్జున, కార్యాలయ సిబ్బంది రామచంద్ర, ఆయేషా, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## గోల్డ్ అప్రైజర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

FEDERAL BANK
YOUR PERFECT BANKING PARTNER

రాజంపేట పట్టణంలోని ఫెడరల్ బ్యాంకుశాఖలో గోల్డ్ అప్రైజర్ నియమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దరఖాస్తుదారులు రాజంపేట వారు అయి ఉండాలి. సాంప్రదాయ కంసాలి అయి ఉండాలి. బంగారు ఆభరణాల తయారీ, అప్రైజింగ్ లో కనీసం రెండు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి. కనీస విద్యార్హత పదవ తరగతిలో ఉత్తీర్ణత కాగా 2024 జూలై 1 నాటికి 50 సంవత్సరాలు వయసు మించకూడదు. ఈ అర్హతలు కలిగిన అభ్యర్థులు జనవరి 31 తేదీ లోగా బ్యాంకు శాఖ అధికారులను సంప్రదించాలని బ్యాంక్ అధికారులు తెలిపారు.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలము, రాయవరం గ్రామం, మజరా చీనేవాండ్లపల్లి, శ్రీశ్రీ గంగమ్మతల్లి దేవస్థానం దేవాదాయ శాఖ చట్టం. 30/87న ప్రకారం పబ్లికేషన్ మరియు రిజిస్ట్రేషన్ చేయుటకు ఏవైన అభ్యంతరములువున్న యెడల ఈ ప్రకటన వెలుబడిన పది రోజుల లోపల అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖ అధికారి వారికి లిఖిత పూర్వకముగా తెలియచేయవలసినదిగా శ్రీ సి.శివయ్య, ఇన్స్ స్పెక్టర్ దేవదాయ శాఖ, రాయచోటి డివిజన్ వారు ఒక ప్రకటనలలో తెలియ చేయడమైనది.

# విభిన్న ప్రతిభావంతులకు డాక్టరేట్ రావడం గర్వకారణం

– రాజంపేట విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్యక్షుడు ఖాదర్ భాష



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని మన్నూరు గ్రామంలో విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ కి హైద రాబాద్లోని మినిస్ట్రీస్ ఆఫ్ ఫ్రెండ్షిప్ చేసిన డాక్టరేట్ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఖాధర్ భాష అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు ఖాధర్ భాష మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ కి డాక్టర్ రేట్ రావడం గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావాలని దివ్యాంగులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు . అదేవిధంగా సంఘం సెక్రెటరీ వెంకటప్రసాద్ మాట్లాడుతూ దివ్యాం గులకు ఒక దిక్సూచిగా నిలవాలని రాబోయే రోజుల్లో మేము చేసే సేవా కార్యక్రమాలకు ఈ అవార్డు మాకు ఎంతో ఉత్సాహాన్ని నింపుతుందని కోరుకుం టున్నాను. ఈ సన్మాన కార్యక్రమంలో పుల్లంపేట అధ్యక్షుడు డాక్టర్ మల్లు సుబ్బనరసారెడ్డి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు,వాలంటీర్ సుధా, సభ్యులు మౌలా, అమీర్ తదితరులు పాల్గొన్నారు

## మా కళాశాల విద్యార్థులకు గొడవలలో ప్రమేయం లేదు

– శ్రీ వెంకటరెడ్డి సిద్ధార్థ కళాశాల ఛైర్మన్ ఇ.వెంకటరెడ్డి స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** గొడవలు,అల్లర్లకు మా కళాశాల విద్యార్థులు దూరంగా ఉంటారని మదనపల్లి పట్టణంలోని శ్రీవెంకటరెడ్డి సిద్ధార్థ జూని యర్ కళాశాల చైర్మన్ అండ్ కరస్పాండెంట్ ఇ.వెంకటరెడ్డి పేర్కొన్నారు.బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏ.ఓ హేమంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పట్టణంలోని కొంతమంది విద్యార్థులు మధ్య గొడవ జరిగిన విషయం వాస్తవమేనని, అయితే అందులో మా కళాశాల విద్యార్థులు ఉన్నట్లు ఓ దినపత్రికలో కథనం ప్రచురితమైందని,ఇది పూర్తిగా అవాస్తవ మన్నారు.విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో మా కళాశాలకు చెందిన విద్యార్థులు ఎవరూ లేరని,ఈ విషయాన్ని టూటౌన్ పోలీస్ వారికి తెలియ జేశా మన్నారు. మా కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. కళాశాల నుండి విద్యార్థులు బయటికి వెళ్లాలంటే వారి తల్లిదండ్రుల చరవాణికి ఓటిపి పంపు తామని,అనంతరం వారి అనుమతి బయటికి పంపడం జరుగు తుందన్నారు.మా కళాశాల విద్యార్థులపై వచ్చిన నిరాధార ఆరోపణలు పూర్తిగా అవాస్తవ మని దీనిని ఖండిస్తున్నామన్నారు.

# మామిడి చెట్లలో కానరాని పూత



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు కడప జిల్లాలలో మామిడి చెట్లలో పూత ఇంతవరకు రాలేదు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల ఆఖరుకు చెట్టు నిండా పూత ఉండేది. వ్యాపారస్తులు మొదటి వారం నుండి చెట్లకు మందులు కొట్టేవారు. మందులు కొట్టడం వల్ల చీడపీడ పురుగులు చనిపోతాయి. చెట్ల కొమ్మల నుండి బంక వంటి పదార్థాలు రాలవు. శివరాత్రి నాటికి శివలింగ మంతా మామిడి పిందెలు చెట్టు నిండా కనిపిస్తాయి. మే జూన్ నెలలో మామిడికాయలు కోతకు వస్తాయి. ఆగస్టు వరకు కూడా రైతులు వ్యాపారస్తులు కాయలను భద్రపరిచి అమ్ముతుంటారు. ఈ రెండు జిల్లాలలో దామలచెరువు, తిరుపతి, చిత్తూరు రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి పులివెందుల వంటి ప్రాంతాలలో మామిడి విక్రయ కేంద్రాలు ఉన్నాయి. రైల్వే కోడూరు నుండి గూడ్స్ భోగిలలో ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుంటాయి. మహారాష్ట్ర హైదరాబాద్ బెంగళూరు చెన్నై వంటి ప్రాంతాల నుండి వ్యాపారస్తులు అక్కడక్కడే ఉంటూ రెండు నెలలపాటు మామిడికాయలను కొనుగోలు చేసి వారి ప్రాంతాలకు లారీల ద్వారా పంపుతుం టారు. ఈ రెండు జిల్లాలు మామిడి పంటకు పరి సిద్ధి మరి కొంతమంది వ్యాపారస్తులు పారిశ్రామి కవేత్తలు అంటే మామిడికాయలను పెద్ద సైజులలో ఉన్నవి కొన్ని వాటిలోని గుజ్జును తీసి రసాయనాలు వేసి వివిధ సైజులలో జ్యూసులు గా సంవత్సరం పొడుగునా నిలువంచి అమ్ముతుంటారు. సుమారు ఐదు లక్షల ఎకరాలలో మామిడి పంట దిగుబడి వస్తోంది. అయితే ఈ సంవత్సరం ఇంతవరకు మామిడి పూత రాలేదు. గత మూడు నెలలుగా వర్షాలు అధికంగా ఉండడంతో ఎండలు తక్కువగా ఉండడంతో చెట్లకు సూర్యరశ్మి తగలకపోవడంతో వాతావరణంలో మార్పులు రావడంతో పూత ఆలస్యంగా వస్తున్నదని వ్యవసాయ అధికారుల తెలిపారు. ఒకవేళ ఫిబ్రవరి నెల ఆఖరిలోగా పూత వస్తే సెప్టెంబర్ అక్టోబర్ వరకు అమ్మకాలకు ఉంటాయని వ్యవసాయ అధికారులు తెలిపారు.



# సమాజసేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ ఏ.ఆర్.సురేష్

– ఘనంగా సన్మానించిన బీసీ సంఘాల ప్రతినిధులు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చిన్నతనం నుండి ఎన్నో కష్టాలను దాటుకుంటూ ఉన్నత స్థానానికి చేరుకోవడానికి అలుపెరగని కష్టం చేస్తున్న శ్రమజీవి, మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఆర్.సురేష్ అని బిసి సంఘాల ప్రతినిధులు కొనియాడారు. కరాటేలో ఎందరో విద్యార్థులను తయారు చేయడమే కాకుండా,నిరంతరం ప్రజా సేవ కోసం పరితపించే డాక్టర్ ఏఆర్.సురేష్ సేవలను ప్రశంసిస్తూ బుధవారం బిసి సంఘాల ఆద్వర్యంలో కోటబడి నందు ఘనంగా సన్మానించారు.గజమాల అలంకరించి దుశ్శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా బిసి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ నేటి కరాటే మాస్టర్లకు ఏ.ఆర్.సురేష్ ఆదర్శనీయ మన్నారు.చిన్ననాటి నుండి కరాటే మీద ఆసక్తితో ఎన్నో కష్టాలకు ఓర్చి కరాటే శిక్షణ పొంది మాస్టరుగా ఎదిగారని,మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇస్తూ ఎందరో మాస్టర్లును తయారు చేసిన ఘనత ఏ.ఆర్.సురేష్ కు దక్కుతుందని అన్నారు. కరోనా సమయంలో పేదలను ఆదుకోవడాని,ఇబ్బందులు పడుతున్న కరాటే మాస్టర్లుకు ఆర్ధిక సాయం అందించడమే కాకుండా ఎన్నో ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహిం చారని వివరించారు.సన్మానం అనంతరం డాక్టర్ ఏఆర్.సురేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఘన సన్మానం నిర్వహించి బిసి సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,బీసీ హాస్టల్ వార్డెన్ వసతి గృహ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కామ్రేడ్ కృష్ణమూర్తి,వికలాంగుల సంఘం నాయకులు మౌలాలి, సత్యనారాయణ మెడికల్స్ అధినేత సత్యప్రసాద్,పాలఏకరి సంఘం నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుబ్ర హ్మణ్యం,యాదవ సంఘం నాయకులు నరసింహ యాదవ్,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, బసినికొండ రమణ,తులసీధర్ నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు,రజక సంఘ నాయకులు వెంకటరమణ,స్వర్ణకార సంఘం నాయకులు యుగంధర్ ఆచారి,భగీరథ సగర సంగం కట్ట గంగులప్ప,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రంగస్వామి,జి.వి నాయుడు,ఎస్.ప్రసాద్ తొగట సంఘ నాయకులు కరాటే బ్లాక్ బెల్ట్,కరాటే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లిలో రైతు సదస్సు ఉద్యాన ప్రదర్శన



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేల్ మండలం పోలేపల్లి సచివాలయం వద్ద ఉద్యాన ప్రదర్శన రైతు సదస్సును నిర్వహించారు ఉద్యాన కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి టి శ్రీనివాస్ అసోసియేట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డాక్టర్ జి సందీప్ నాయక్ వైయోహన్ వీరేష్ కుమార్ హాజరయ్యారు కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ పూల మొక్కలు ముఖ్యంగా రోజా చామంతి పంటల వలన వచ్చే ఆదాయం విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి వివరించారు డాక్టర్ కేఎం యువరాజు మాట్లా డుతూ నిమ్మ తోటలో ఎండుకుల్ని తెగుళ్ల మామిడిలో అధిక దిగుబడులు కొరకు తీసుకోవలసిన చర్యలు వివరించారు. బొప్పాయిలో పంట యాజ మాన్యం వైరస్ నియంత్రణ గురించి డాక్టర్ జి సందీప్ నాయక్ వివరించారు పోలోపల్లి గ్రామ సర్పంచ్ సి కందుల వారిపల్లి పల్లి సర్పంచ్ ఆదర్శ రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది హాజరయ్యారు

## బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బీసీ సంక్షేమ శాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సబితమ్మ ను కలిసి సిద్ధవటం మండలం సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని సిద్ధవటం మండలం తెలుగుదేశం నాయకులు తెలిపారు ఈ కార్యక్ర మంలో సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి, దారపునేని దశరథ రామానా యుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జవహర్ భాష, ఎంపీటీసీ ప్రతినిధి, సిరిగిరెడ్డి శంకర్ రెడ్డి, సర్పంచి ప్రతినిధి, ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు

## సామాజికవేత్త కవి అంతటి నరసింహం శత జయంతి వేడుకలు

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ప్రముఖకవిసామాజికవేత్త,కవి, డాక్టరేట్ అంతటి నరసింహం శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు మాజీ సర్పంచ్ మలిశెట్టి నరసరామయ్య కుమార్తె అంతటి ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లాలోని కవులు సాహతీ వేత్తలు వందల సంఖ్యలో, బంధువులు తోపాటు దాదాపు 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష , పారిశ్రామికవేత్త వెంకన్న చౌదరి ఆళ్లగడ్డ, రైల్వేకోడూరు మాజీ సర్పంచ్ మలిశెట్టి మురళీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 24వ తేదీన వెంకట్రాజు పల్లెలో జన్మించారని, తెలుగు శాఖ ప్రొఫెసర్గా ఎస్వీ యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ సెక్రెటరీగాను పదవులు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలోకడప జిల్లాలోని కవులు ,సాహతివేత్తలను సన్మానించారు. ప్రముఖసంపాదకులుమలిశెట్టి సుబ్బరాయుడు గంగానపల్లి వెంకటరమణ, పసుపులేటి శంకర్ తదితరులు పాల్గొని అనంతరం వారిని సన్మానించారు.



# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

- రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులు
- అభినందించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులను బుధవారం ఉదయం స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిలుగా హాజరైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి గౌరవ వందనం సమర్పించే స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందంలో



గాలివీడు మండలం నూలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ స్కౌట్ విద్యార్థులు నరసింహ, గణేష్, గైడ్ విద్యార్థినిలు వైష్ణవి, గీతామాధురిలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గవర్నర్, ముఖ్యమంత్రిల సమక్షంలో జరిగిన మార్చ్ ఫాస్ట్‌లో నూలివీడు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాకు పేరు తేవడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం స్థానిక డైట్ విద్యా కేంద్రంలో రాష్ట్ర స్థాయి మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభ చూపిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం, ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్‌సెక్రటరీమడితాటి నరసింహారెడ్డి, స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్, డిసిఇబి సెక్రెటరీ నాగ మునిరెడ్డి, డైట్ లెక్చరర్ శివ భాస్కర్, సెక్టోరియల్ అధికారులు నరసింహులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి మార్కులు సాధించిన విద్యార్థికి బహుమతి

- ఎంపీసీ, బైపీసీలో మంచి మార్కులు సాధించే వారికి మరిన్ని క్యాష్ బహుమతులు
- విద్యాభివృద్ధిలో రాయచోటి నియోజకవర్గంకి మంచి పేరు తీసుకురావాలి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించిన అరీఫుల్లా కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ సొంత నిధులు 10000 రూపాయల క్యాష్ బహుమతి అందజేశారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే 92వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు వారికి క్యాష్ బహుమతులు ప్రకటించారు. వచ్చే ఏడాది ఎంపీసీ బైపీసీ గ్రూపులలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మరిన్ని క్యాష్ బహుమతులు తమ సొంత డబ్బు ఖర్చు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధిలో రాయచోటి నియోజకవర్గం వర్గానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు చప్పట్లతో కళాశాల ప్రాంగణం మారు మ్రోగే విధంగా విద్యార్థులు తమ ఉత్సాహాన్ని చూపారు.

# ఇందుకూరుపల్లెలో పండుగ వాతావరణంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**రాయచోటి రూరల్ మేజర్‌న్యూస్ :** ఎగువ ఇందుకూరుపల్లెలో పండుగ వాతావరణంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజలు సరైన రోడ్లు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొనేవారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, వేసి గ్రామాలకు నూతన శోభ తీసుకురావడం జరుగుతోందన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎగువఇందుకూరు ప్రజలు సరైన రోడ్డు లేక వాహనదారులు, పాదచారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని నేటితో ఇందుకూరు గ్రామ ప్రజల కల నెరవేరిందన్నారు.రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామం, దిగువపాత హరిజనవాడ నుంచి ఎగువ ఇందురు వరకు దాదాపు 49 లక్షలతో మంజూరైన



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రజలు భారీగా హాజరై మంత్రికు గజమాలతో ఘన స్వాగతం పలికారు. గతంలో ఎవ్వరు చేయని విధంగా కనీ, వినీ ఎరుగని రీతిలో మంత్రి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి ఏ గ్రామానికి వెళ్లినా విశేష సంఖ్యలో ప్రజలు హాజరై నీరాజనాలు పలుకుతున్నారు.

# హెరిటేజ్ డైరీ పాలను వినియోగదారులు ఎక్కువగా ఇష్టపడుతున్నారు

– నారా భువనేశ్వరి

**పీలేరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్రాలలో ఉన్న ఇతర పాల డైరీల కంటే హెరిటేజ్ డైరీ పాలు, పాల పదార్థాలను వినియోగదారులు ఎక్కువగా ఇష్టపడుతున్నారని. వీటన్నిటిలోనూ నాణ్యత ఆరోగ్యపరమైన విటమిన్లు ఉన్నాయని ఆ సమస్త వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి తెలిపారు. పీలేరు లని తిరుపతి రోడ్డులో ఉన్న ఈ డైరీ ప్రాంగణంలో పాడి రైతుల మహాసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక హర్యానా కేరళ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర న్యూఢిల్లీ ఒడిస్సా తమిళనాడు ఉత్తరాఖండ్ ఉత్తరప్రదేశ్లో రోజుకు 18 లక్షల 50 వేల లీటర్ల. మూడు లక్షల మంది రైతుల నుండి తొమ్మిది వేల గ్రామాలలో పాల సేకరణ చేస్తున్నామని పీలేరులో ప్రస్తుతం 35 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతన్నదని దీనిని భవిష్యత్తులో 50వేల లీటర్లకు పెంచుటకు సన్నాహాలు జరుగు తున్నాయని. దేశంలోని ఇతర ప్రాంతాలలో ఎక్కువ పాల దిగు బడి ఇచ్చే దూడలను తీసుకుని వచ్చి




రైతులకు సరఫరా చేస్తామని ఆమె తెలిపారు. అన్ని డైరీలు పాల ధరల కంటే హెరిటేజ్ డైరీలో లీటరు పాలుకు రైతులకు అధిక ధరలు ఇస్తున్నామని దళారుల జోక్యం లేకుండా నేరుగా రైతు ఖాతాలలో వారికి రావాల్సిన మొత్తం నగదు వేస్తున్నామని పాల ఉత్పత్తిని బట్టి వివిధ బ్యాంకులలో 30 వేల నుండి లక్ష రూపా యల వరకు రుణ సదుపాయం కల్పించామని, మహిళల సంక్షేమానికి మహిళా శక్తి పేరుతో పాల సేకరణ కేంద్రాల బాధ్యతను వారికి అప్పగించామని ప్రతి పాడి పశువుకు ఉచిత భీమా కల్పించామని నాణ్యమైన దాన , తక్కువ ధరకే రైతులకు సరఫరా చేస్తున్నామని 1000 పశు వైద్యశాలలను ఏర్పాటు చేసి 12,000 పశువులు ఉచిత వైద్యం చేయిం చామని నారా భువనేశ్వరి తెలిపారు. అనంతరం మహిళా రైతులకు చెక్కుల పంపిణీ మరియు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ అధికారులు సి రామ్మోహన్ రావు, ఏరియా మేనేజర్ నారాయణ, డాక్టర్ శ్రీను, పి గోపాలకృష్ణ, చంద్రశేఖర రావు, ఎన్ వి రామకృష్ణ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

మంత్రి నారా లోకేష్ హామీ - సిద్ధవటం మండల తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటామని వారి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ప్రజా దర్బార్‌లో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను సిద్ధవటం మండలం మండలం లోని మండల నాయకులు ఆయనను కలిసి మండలంలోని మాచుపల్లి నుండి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు మరియు మండలంలోని రెవెన్యూ సమస్యలను గ్రామాల అభివృద్ధి గురించి మంత్రికి వివరించడం జరిగింది పై తెలిపిన అన్నీ కూడా అధికారులతో మాట్లాడి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలపడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి,మండల క్లస్టర్ ఇన్చార్జి, దారపునేని దశరథ రామానాయుడు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జవహర్ భాష, టక్కోలి ఎంపీటీసీ ప్రతినిధి శంకర్ రెడ్డి , సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు

# జేఎన్టీయూ ప్రిన్సిపల్ చేతుల మీదుగా ఆర్‌ఈఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డైరీ ని ఆవిష్కరణ చేసినట్లు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మరియు తిరుపతి జిల్లా పర్యటన లో భాగంగా ఆర్ ఈ ఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ రమణారెడ్డి, రాజేంద్ర ప్రసాద్ అకడమిక్‌లెక్చరర్‌సూపరింటెన్డెంట్‌మహేష్‌ఆర్ ఈ ఎఫ్ లీడర్ ఆంజనేయ ప్రసాద్, అంజి జయరాం పలువురు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌కు జాప్ పాత్రికేయ బృందం సన్మానం

– జాప్ జిల్లా అధ్యక్షులు, మాదాల వెంకటేశ్వర్లు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) కడప జిల్లా శాఖ జిల్లా నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ఈజి అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా జర్నలిస్టులు కలవడం జరిగింది, బుధవారం కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో జాప్ కడప జిల్లా అధ్యక్షులు మాదాల.వెంకటేశ్వర్లు నేతృత్వంలో సభ్యులు కొత్త ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువా పూలదండతో గౌరవించి ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొల్లప్రభ ఎడిటర్ మల్లెల రామానుజులు, ,జిల్లా జాప్ అధ్యక్షుల తోపాటు రాష్ట్ర దాడులు దౌర్జన్యాల కమిటీ కన్వీనర్ మామిడి ఎల్లారెడ్డి, కడప జిల్లా ఉపాధ్యక్షులు ఎం.నాగేష్ నాయుడు, సెక్రెటరీ ఎస్.రామ ప్రతాపరెడ్డి, దానం, చిట్టిబాబు, రిపోర్టర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



## మన కడప - స్వచ్ఛ కడప లో భాగంగా పలు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి ఆధ్వర్యంలో జరుగుతున్న మన కడప - స్వచ్ఛ కడప కార్యక్రమంలో భాగంగా నేడు 21వ డివిజన్ సంధ్య సర్కిల్, సున్నపురాళ్ళపల్లి ప్రాంతం నుండి మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు టిడిపి జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించే శానిటేషన్ కార్యక్రమాలు, మురుగు కాలువల నిర్వహణ, మంచినీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సంపద సృష్టించేదెప్పుడు? సంక్షేమ పథకాలు అమలు చేసేది ఎప్పుడు?

### కూటమి పాలకులను ప్రశ్నించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టిన చంద్రబాబు, అధికారం వచ్చాక కూటమి నాయకులు మేనిఫెస్టో అమలుపై సన్నాయి నొక్కులు నొక్కుతూన్నారని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి మండిపడ్డారు. ఆయన నీతి ఆయోగ్ నివేదికపై మాట్లాడుతూ సీఎం సంక్షేమ పథకాల అమలుకు ఇంకా సంపద సృష్టించాల్సి ఉందని, 15 శాతం వడ్డీ రేటు పెరిగితే తప్ప పథకాలు అమలు చేయలేమనే వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే అది ఎప్పుడు జరుగుతుందన్న ప్రశ్న తనతో పాటు రాష్ట్ర ప్రజల్లో ఉత్పన్నమవుతుందన్నారు. దీనికి కూటమి ప్రభుత్వ పెద్దలు స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు. హామీలకు మంగళం పాడే దిశగా అడుగులు పడుతున్నాయని, అందుకు బాబు మాటలే నిదర్శనం అన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, విజనరీ ఆర్థిక సంస్కరణ ల్లో దిట్ట అంటూ గొప్పలు చెప్పిన నాయకులు ఎటువంటి అవగాహన లేకుండానే మోసపూరిత హామీలు ఇచ్చారని దుయ్యబట్టారు. హామీల అమలుకు రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ అమలుకు దాదాపుగా రూ.1.50.718 కోట్ల మేర అవసరమన్నారు. ఏదైనా తప్పు జరిగితే ప్రశ్నిస్తామన్న ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి హామీల అమలు విషయంలో ఎందుకు మిన్నకున్నారో, ఆయనకు బాధ్యత ఉందో లేదో ప్రజలకు చెప్పాలన్నారు. నేడు కూటమి పాలన తీరు చూస్తుంటే సంక్షేమ పథకాలకు మంగళం పాడే దిశగా ఉందన్నారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను ఓ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించారన్నారు. 2019-2024 మధ్యకాలంలో కోవిడ్ వంటి పలు విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేసి చూపించారన్నారు. అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజలు ఏమి కోల్పోయారో తెలుసుకుంటున్నారని త్వరలోనే కూటమి వైఖరిని ఎత్తి చూపుతూ వారు ఉద్యమాలు చేసే దిశగా ఉన్నారన్నారు.దగా పడ్డ ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ ఎప్పుడు ముందుంటుందని ఎమ్మెల్సీ తెలిపారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసిన ఘనత వైఎస్ జగన్ దే

### వైయస్ అవినాష్ రెడ్డి పై పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి విమర్శలు




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : చంద్రబాబు నాయుడు నీతి అయోగ్ రిపోర్ట్ పై మాట్లాడితే వైయస్ అవినాష్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డిలు వాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల లో ఇప్పటికే పింఛన్లు పెంచడం జరిగిందని, దీపం పథకం అమలు చేస్తున్నామని త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. వైయస్ జగన్ రాష్ట్రాన్ని నాశనం చేసినా కూడా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామన్నారని అన్నారు. పాడ ద్వారా 6 వేల కోట్లు ఖర్చు చేశామనుకుంటున్న మీరు నీళ్ల కోసం ఇంత ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. అరటి ధరలు ఎందుకు స్థిరీకరంగా ఉన్నాయో రైతులు మాట్లాడుకుంటున్నని టన్నుకు రెండు మూడు వేలు కమిషన్ పెట్టుకునేవారని అరటి లారీలకు డీజల్ కూడా వారి బంకుల్లోనే పట్టుకోవాలని షరతు విధించారన్నారు.ముగ్గు రాయి పై కూడా కమిషన్లు తీసుకున్నారన్నారు. అమ్మ ఒడి మూడేళ్లు మాత్రమే ఇచ్చారని అది కూడా 13,000 రూపాయలు ఇచ్చారన్నారు. తాము ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామన్నారు. పులివెందుల ప్రాంతం వైయస్ అవినాష్ రెడ్డి కుటుంబం చేతుల్లోకి వెళ్ళినప్పటి నుంచి ఇక్కడ విచ్చలవిడిగా మట్కా జూదం ప్రారంభమైందన్నారు. ఆ మట్కా డబ్బులతోనే బ్యానర్లు వేయడం జరిగిందన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి ఇక్కడ జూదమాడి యువత డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలు పాల్పడుతున్నారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పులివెందుల ప్రాంతంలో జరిగిన దొంగతనాలన్నీ మన రాష్ట్రానికి సంబంధించిన వారు కాదని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఆ దొంగతనాలు చేశారన్నారు. ఈ ప్రాంతంలో నీరు లేని చెరువుల కానీ ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆ సమస్యల పైన అవినాష్ రెడ్డి అధికారులతో చర్చించి వారి సమస్యలను తీర్చేలా కృషి చేయలేదన్నారు. వైయస్ జగన్ ఇంటి పక్కనే సిమెంట్ రోడ్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, భాకరాపురం ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాణి తోపు వద్ద రోడ్లు వెడల్పు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.కడప అనంతపురం జిల్లాల కు ఉపమొగపడెల 3,500/- కోట్లతో చిత్రావతి డబల్ లిఫ్ట్ పనులను సాంక్షన్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యకు అత్యధిక ప్రాధాన్యత : కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

### సింహాద్రిపురం జిల్లా పరిషత్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం సింహాద్రిపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి,జిల్లా టిడిపి అధ్యక్షులు,పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, ఇతర టిడిపి నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 మోడల్ (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టిసిపేషన్)కు ప్రతిరూపంగా సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచిందన్నారు. ప్రభుత్వం, ప్రవేటు, దాతలు, గ్రామ పెద్దలు అందరి సహకారంతో అద్భుతమైన స్కూలును నిర్మించారన్నారు. అలాగే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వచ్చి ప్రక్షాళన చేస్తూ ప్రపంచంలోనే అన్ని రంగాల్లో పోటీపడే విధంగా విద్యను అందించాలనే ఉద్దేశంతో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాలు ఉపయోగంలోకి తీసుకొచ్చిన దాతలు, గ్రామస్తులకు,నేతలకు హృదయపూర్వక కృత్జ్ఞతలు తెలిపారు.నేను కూడా జిల్లా పరిషత్ స్కూల్‌లోనే చదివానని ఈ స్కూల్ చూడగానే మా గుర్తుకు వచ్చిందన్నారు. కార్పొరేట్ స్థాయి స్కూల్లకు ఏమాత్రం తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలను నిర్మించడం గొప్ప అంశమన్నారు. విద్యకు ప్రభుత్వ ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా వుందన్నారు. ఒక మంచి ఆలోచనతో ఏమైనా సాధించవచ్చు అని దానికి నిదర్శనంగా ఈ స్కూలు నిలిచిందన్నారు. ప్రైవేటు స్కూల్లో చదివే విద్యార్థి సంవత్సరానికి 35వేలు ఫీజు కడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి పై సంవత్సరానికి దాదాపు 76వేలు రెట్టింపు ఖర్చు పెడుతోందని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు, మంచి విద్యతోపాటు ఆరోగ్యాన్ని అందించడానికి మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి అర్హత గల టీచర్లు ఉన్నారని పిల్లలకు విద్యతో పాటు ఆటలు, టెక్నాలజీ,అంశాలను కూడా నేర్పించాలని కోరారు. నాకు చదువు నేర్పించి రామానుజాచార్యులు టీచర్ వల్లనే నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానన్నారు. విద్యార్థులకు మంచి నడవడిక క్రమశిక్షణ కళలు వంటి నైపుణ్యాలను నేర్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ గ్రామం నుంచి ఉన్నత స్థానాలు అలంకరించిన వారు కొంత సమయాన్ని కేటాయించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ వేసవి కాలంలోపే సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మార్చాలని కోరిన వెంటనే జిల్లా కలెక్టర్ వచ్చిన నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మా నాన్నగారు బంధువులు ఇక్కడే చదివారన్నారు. ఈ పాఠశాలతో మా కుటుంబానికి ఎంతో ఆప్యాయతలు ముడిపడి ఉన్నాయన్నారు. పాఠశాల ముందు లారీలు కూడా రాలేని రోడ్లు వుంటే వాటిని ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద పూర్తి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని కోరారు. స్కూలుకు కావలసిన ఫర్నిచర్ అడిగిన వెంటనే జిల్లా కలెక్టర్ కల్పించారన్నారు. చిన్న దేశాలు ఒలంపిక్ పథకాలు గెలుస్తున్నాయని వాటికి దీటుగా మనం కూడా పథకాలు సాధించాలన్నారు. మండలంలో చీని పంటలకు వ్యాధులు సోకి రైతులు నష్టపోతున్నారని శాస్త్రజ్ఞుల బృందంతో పరిశోధన చేయించాలని కోరారు. అలాగే శనగ రైతులు పంటలు నష్టపోయారని క్రాప్ ఇన్సూరెన్స్ ఇచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు.గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ అత్యద్భుతంగా సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మించారన్నారు. ఓ వైపు సరస్వతి దేవి, మరోవైపు వివేకానంద స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చదువుకోవాలనే స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు. గతంలో ఆగిపోయిన పాఠశాలను జిల్లా కలెక్టర్ కు విన్నవించి పూర్తిచేసిన నాయకులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. 93 సం క్రితం ఏర్పాటైన పాఠశాలకు చాల చరిత్ర వుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అంతకు.ముందు సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం లో భాగంగా పాఠశాల మీటింగ్ హాలు, ఆఫీస్ రూము, అత్యాధునిక వసతులతో కలిగిన లాంగ్వేజ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ ,కిచెన్ గదులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జోగి రెడ్డి, రఘునాథరెడ్డి, పులివెందుల ఆర్డిఓ చెన్నయ్య,డీఈవో శంషుద్దీన్,డిప్యూటీ డిఈవో మీనాక్షి,సమగ్ర శిక్ష అధికారి అధికారి నిత్యానంద రెడ్డి,సింహాద్రిపురం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే ఉమామహేశ్వరి, పూర్వ విద్యార్థులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులకు చలి కోట్ల పంపిణీ




మైదుకూరు, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో మైదుకూరు, ఖాజీపేట కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో చదువుతున్న 485 మంది బాలికలకు సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా చలి కోట్లను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హాస్టల్లో ఉండి చదువుచు చలికాలంలో ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో ఈ చలి కోట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయినిలు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డీఈఓ శంషుద్దీన్‌ను సన్మానించిన డైట్ పూర్వ విద్యార్థులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కర్నూల్ డైట్ ప్రిన్సిపల్ శంషుద్దీన్‌ని రాయచోటి డైట్ కి చెందిన 2003 మరియు 2005సంవత్సరంకు సంబంధించిన డైట్ విద్యార్థులు డీఈఓ శంషుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బొకేలు, అందజేసి డిఇఓ కార్యాలయం నందు సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ తన విద్యార్థులందరూ ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడినందుకు చాలా గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాస్మీన్, సంగీత, కల్పన, సుహాసిని, లత, సరిత ,రెడ్డమ్మ, గంగాధర, రెడ్డి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే మూర్ఖంగా మాట్లాడడం తగదు

### హిందుత్వ సంస్థల ప్రతినిధులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : 144 సంవత్సరాల తర్వాత జరుగుతున్న మహా కుంభమేళా గురించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అర్థరహిత వ్యాఖ్యలు చేయడం తగదని హిందుత్వ సంస్థల ప్రతినిధులు బి.ఫణి రావు, యు. శ్రీనివాసరెడ్డి, జీ. శ్రీనివాస్, డి. శ్రీనివాసరావు, పి . రాఘవరెడ్డి పోరుమామిళ్లలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. హిందువుల ఆచార సాంప్రదాయాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్ఖంగా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని వారు హితవు పలికారు. గంగలో మునిగితే పేదరికం పోతుందా? అంటూ వ్యంగ్యంగా మాట్లాడడం మహాకుంభమేళా ఆధ్యాత్మికతను ప్రశ్నించినట్లే అవుతుందని, భారతీయతపై ఆయనకు ఉండే ద్వేషము, కసి ఈ వ్యాఖ్యల ద్వారా అర్థమైందని వారు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాన్ని హిందువులు అర్థం చేసుకోవాలని వారు తెలిపారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు మాట్లాడినా క్షమించేది లేదని వారు హెచ్చరించారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్లమ్మ తల్లి పంచమ వార్షికోత్సవ తిరునాల సందర్భంగా రివర్స్ ట్రాక్టర్ల పందాలు



కడప, మేజర్‌న్యూస్ : వీరపునాయినిపల్లి మండలం, కీర్తి పల్లె గ్రామం లో ఈ నెల 31వ తేదీన శుక్రవారం శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల కన్నుల పండుగగా జరుగునని దేవాలయ చైర్మన్ రామి రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ తిరుణాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామం నందు శ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల సందర్భంగా బుధవారం చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చి రివర్స్ ట్రాక్టర్ల పందాలలో పాల్గొన్నారు.గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసేమన్నారు. 30 తేదీన 6 గంటలకు గణపతి పూజ స్వస్తి వాచనము మండప ఆరాధన అమ్మవారికి విశేషాలు కుంకుమార్చనలు జరుగును అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర్సింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి హాజరై బండలాగుడు పోటీలలో పాల్గొని పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగలరన్నారు. అలాగే ఈ తిరుణాల సందర్భంగా కీర్తి పల్లె గ్రామానికి సంబంధించిన అన్ని కులాల వారి ఆడబిడ్డలకు పసుపు కుంకుమ చీర జాకెట్ ఒడి బియ్యం సాంప్రదాయపద్ధంగా ఇవ్వబడునన్నారు కావున ఈ తిరుణాలకు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



## నేడు గండి క్షేత్రం లో తలనీలాలు,కొబ్బరి చిప్పల సేకరణకు టెండర్లు

చక్రాయపేట,మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం గండి దేవస్థానం కు సంబంధించి స్వామివారి కల్యాణ కట్ట యందు భక్తులు సమర్పించు తలనీలాలు పోగు చేసుకోను హక్కును,కొబ్బరి చిప్పల ప్రోగు చేసుకునే హక్కులను ఇ టెండర్/సీల్డ్ పద్ధతిన మరియు బహిరంగ వేలం గురువారం ఉదయం 10.30 గంటలకు గండి క్షేత్రం నందు జరుగుతుందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. తలనీలాలు పోగు చేసుకోవడానికి 25 లక్షల రూపాయలను మరియు కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కునకు మూడు లక్షల రూపాయలను టెండర్ డిపాజిట్‌గా చెల్లించి టెండర్ల జరిగే ప్రక్రియలో పాల్గొనాలని తెలియజేశారు.

## గాయపడిన దస్తగిరి రెడ్డిని పరామర్శించిన టిడిపి నాయకులు



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలం ఇనగలూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దస్తగిరిరెడ్డి బుధవారం జరిగిన ఘర్షణలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న విషయం తెలుసుకున్న పోలీస్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులరెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తొండూరు మండల టిడిపి ఇన్చార్జి శివ మోహన్ రెడ్డిలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దస్తగిరిరెడ్డిని బుధవారం పరామర్శించారు. అనంతరం ఘర్షణకు సంబంధించి వివరాలను దస్తగిరి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు వైద్యులతో మాట్లాడి గాయపడిన దస్తగిరిరెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మునిసిపాలిటీలో అభివృద్ధిని కొనసాగించడానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను పులివెందుల మునిసిపల్ నాయకులు కోరారు. వాటిలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల మున్సిపల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారితో చర్చిస్తూ పులివెందుల మున్సిపాలిటీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రజలకు అత్యంత అవసరమైన యూజీడీ, ఎస్టీపీ, రాణితోపు రోడ్, శ్మశాన వాటిక, వాటర్ గ్రిడ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అలాగే రేషన్ పంపిణీ వ్యవస్థ పులివెందులలో చాలా అధ్వానంగా తయారైంది అని పేదలకు అందకుండా డీలర్‌ల ఇంటి వద్ద కేవలం రెండు మూడు రోజులు మాత్రమే పంచి పేదల కడుపు కొడుతున్నారని, వీటి పై చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, నూర్‌బాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మెన్ హఫీజ్, కౌన్సిలర్‌లు పార్నపల్లి కిషోర్, ఖాదర్, సుంకర రవి తదితరులు పాల్గొన్నారు.

## వెల్లాల దేవస్థానానికి 17 లక్షల ఆదాయం



రాజుపాళెం,మేజర్‌న్యూస్: త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల దేవస్థానానికి వివిధ వేలం పాటల ద్వారా 17,53,800 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె.వి. రమణ తెలిపారు బుధవారం దేవస్థానం ఆవరణంలోని ధ్యాన మందిరంలో భక్తులు సమర్పించిన తలనీలాలు పోగు చేసుకునేందుకు ఇతర వాటికి బహిరంగ వేలం నిర్వహించామన్నారు టెంకాయల అంగడికిరూ5,30,000 లక్షలు తలనీలాలు ప్రోగు చేసుకునేందుకురూ 9,55,000 లక్షలుపూజా సామాగ్రి అమ్ముకునేందుకు రూ2,25,000 లక్షలు వచ్చికొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు రూ40,000 వేలు ఆదాయం వచ్చిందన్నారు పాటాదారునికి వీటి నిర్వహణ ఏడాది పాటు ఉంటుందన్నారు పోగుచేసి నిల్వ ఉన్న తల నీలాలకురూ3,800 వేలు వచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డివిజన్ దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ ఏ.కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఈ బహిరంగ వేలం నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలంపాట దారులు పాల్గొన్నారు.

## కారు అద్దం ధ్వంశం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు




పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలోని ఋషి స్కూల్ వెనుక భాగంలో ఉన్న వైకాపా నాయకుడు, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి కారు వెనుక సైడు అద్దాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజారు నుండి రాత్రి ఇంటికి వచ్చి కారు ఇంటి పక్కలో పెట్టి వెళ్ళడం జరిగిందన్నారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో పగలగొట్టి ఉంటారని ఆయన అన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

# ఫిబ్రవరి 5న ఛలో విజయవాడ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు టౌన్ స్థానిక అంబేద్కర్ విగ్రహం బుధవారం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వర మాదిగ ఆదేశాల మేరకు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జాతీయ సమావేశం. ఫిబ్రవరి 5న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తప్పిట శివ, రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పెట హరిబాబు, జిల్లా కన్వీనర్ సంజీవ్, జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రామయ్య, దువ్వూరు మండల నాయకులు రవి, గోపి ఓబులేసు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమ శిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి : ఆర్‌జెడి రవి

వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్ జెడి, ఉర్దూ కళాశాల ప్రిన్సిపాల్ రవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉర్దూ కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన మనస్సుతో చాలా మంది కళాశాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు అన్నారు. ఉర్దూ కళాశాలలో విద్యార్థుల కోసం ల్యాబ్ కోసం రూ 15 లక్షలను జిల్లా కలెక్టర్ ద్వారా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. ల్యాబ్ కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు దాతలు సహకరిస్తున్నారని కాబట్టి విద్యార్థులు కూడ కళాశాలకు మంచి పేరు వచ్చే విధంగా విద్యను అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కళాశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు అధ్యాపకులు కూడ ఉన్నట్లు చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం కూడ మంచి మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయడం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం భోజనం అమలు చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు తొలగి పోయినట్లు చెప్పారు. మంచి వాతావరణంలో ప్రభుత్వం కళాశాల నిర్మాణం చేపట్టిందని కాబట్టి విద్యార్థులు కళాశాలను పరిశుభ్రంగా పెట్టుకొని విద్యను అభ్యసించాలని కోరారు. కళాశాలలో ఆహ్లాదకరమైన ఉన్న చెట్లును విద్యార్థులు కాపాడు కోవాలని సూచించారు. విద్యను నేర్పుకోవాడానికి కళాశాల దేవాలయం లాంటిదని చెప్పారు. కాబ వచ్చే ఎడాది మరింత విద్యార్థుల సంఖ్యను పెచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి సంవత్సరం శాశ్వతంగా కళాశాలలో టాపర్ గా వస్తున్న విద్యార్థులకు రూ 3 వేలు ఇవ్వడం జరుగుతుందని రిటైర్డ్ టీచర్ నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థులు సెల్ ఫోన్లులకు దూరంగా ఉండాలని కోరారు. ఇంటర్ అనేది కీలకమైన దశ కాబట్టి ఇంటర్ లో రాణిస్తే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు



అవకాశం ఉంటుందని అన్నారు. చెడు అలవాట్లు ప్రతి విద్యార్థి దూరంగా ఉండాలని కోరారు. టిడిపి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉర్దూ కళాశాలను నిర్మించడం జరిగిందని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివి తల్లిదండ్రులుకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వ ఉర్దూ కళాశాలకు తన తండ్రి పేరు మీద కొట్టే నారపురెడ్డి తరుపున సహకరిస్తానని నారాయణ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలకు సిసి కెమెరాలు ఇచ్చిన దాతలకు కళాశాల తరుపున ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ హాబిబుల్లా, కళాశాల కమిటీ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ బాష, ఎఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్, వేముల, చక్రాయపేట కళాశాల ప్రిన్సిపాల్ రామ సుబ్బయ్య, రహంతు బాష, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి యువనేత రజనీకాంత్ రెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, కళాశాల కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి, సాయి పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, టిడిపి నేతలు డాక్టర్ కరీముల్లా, శివ, భాస్కర్, మహబూబ్ బాషా, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి



కడప సిటీ, మేజర్‌న్యూస్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా నిధులు సాధించడం ఎలా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విఫలం చెందిందని చంద్రబాబు నాయుడు తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 2014లో ఎన్డీయే ప్రభుత్వాన్ని మద్దతు ఇచ్చారు. 2024లో కూడా అదే ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు అందించారు. అయితే, రెండు సందర్భాల్లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం జరుగలేదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడంలో, నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వం పై చంద్రబాబు నాయుడు నిలదీయలేకపోయారు. ప్రధానంగా, ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌కు ఎంతో కీలకమైన "సూపర్ సిక్స్" బడ్జెట్‌కు తగిన నిధులు కేంద్రం నుంచి లభించలేదని స్పష్టమైంది, అందులోనూ ముఖ్యంగా తల్లికి వందనం (స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15,000) ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం పథకాలు ఇవ్వలేనని చంద్రబాబు చెప్పడం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మధ్య సంబంధాలు సక్రమంగా లేవని అర్థమవుతుందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల హక్కులపై జరుగుతున్న తీవ్ర అన్యాయానికి నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం సహకరించనప్పుడు, టీడీపీ ప్రభుత్వం ఇంకా ఎన్డీయేలో ఉండటానికి ఏమాత్రం అర్హత లేదు. సీఎం చంద్రబాబు నాయుడు గారు తక్షణమే కేంద్ర ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు గట్టి పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# పశుపోషకులు పశువుల ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలి






లింగాల, మేజర్‌న్యూస్: వాడి పశువులు ఉన్న రైతులు వాటి ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని పశు సమర్థన శాఖ ఉపసంచారకులు డాక్టర్ ఎన్.యస్. మంగేష్, మరియు డాక్టర్ యం. సుబ్బరాయుడు, పేర్కొన్నారు. లింగాల మండలంలోని, అంకెవానిపల్లి, మరియు ఎగువపల్లి గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. డాక్టర్ మంగేష్ మాట్లాడుతూ అంకెవానిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. 804 గొర్రెలు, మరియు మేకలకు నట్టల నివారణ మందులు, అలాగే 125 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. పశుపోషకులు, గొర్రెలు,మేకల యజమానులకు వాటి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎగువపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత పసుపు పూసక శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. 500 గొర్రెలు మేకలు కలిపి నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 78,పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే పాడి రైతులకు గొర్రెలు, మరియు మేకల, యజమానానికి పశువులకు సాధారణ చికిత్సలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, కృత్రిమ గర్భాధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌ఏ, నాగనాయక్, ఏహెచ్‌ఏ, ధనుంజయ రెడ్డి, ఏ హెచ్ ఏ, లతీసావలి, ఏ హెచ్ ఏ, నరేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించాలి

### ముద్దనూరులో పోలీసుల ర్యాలీ




ముద్దనూరు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు వాహనాలలో ప్రయాణించేటప్పుడు కచ్చితంగా హెల్మెట్లను ధరించాలని అవగాహనను కల్పిస్తూ, ముద్దనూరు పోలీసులు హెల్మెట్ పై అవగాహన ర్యాలీని చేపట్టారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ను ధరించే విషయమై అవగాహన కల్పిస్తూ ర్యాలీని చేపట్టడం జరిగింది. ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్, ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగ విత్తనాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



యర్రగుంట్ల మేజర్ న్యూస్: మండల క్షేత్ర పరిధిలో రబీ సీజన్లో పండిన సెనగ విత్తనాల ను బుధవారం ఎర్రగుంట్ల మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. పెదలపాడు, తుమ్మలపల్లి గ్రామాలలో పండిన శెనగ పంటను పరిశీలించి పంట ఉత్పత్తి లెక్క కట్టడం కోసం విత్తనాల తూనికలు జరిపారు.

# 108 లో ఖాళీల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

కమలాపురం మేజర్‌న్యూస్ : 108లో ఉన్న ఖాళీల భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని జిల్లా కోఆర్డినేటర్ సురేంద్రబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు తిరుపతి , అనంతపురంమరియు అన్నమయ్య చిత్తూర్ జిల్లాలో 108 వాహనాల్లో విధులు నిర్వహించుట కొరకు, పైలెట్ ( డ్రైవర్ ) మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి ) , పోస్ట్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండిదరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్ల తెలిపారు, అర్హులైన వారు 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఇ ఎన్ టి ) విద్యా అర్హతలు : జి ఎన్ ఎం, బి ఎస్ సి( లైఫ్ సైన్స్ ), బి. ఫార్మసీ , ఎం. ఫార్మసీ, బిఎస్సీ( నర్సింగ్ ), తదితర కోర్సులు చేసినవారు మరియు 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలవారు ఈ దరఖాస్తు కి అర్హులు, అని తెలిపారు పైలెట్ ( డ్రైవర్ ) అర్హతలు : 10 తరగతి ఉత్తీర్ణత, హెవీ లైసెన్సు హెవీ లైసెన్స్ ఎల్ ఎల్ ఆర్, 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు, ఇంగ్లీష్ చదవడం మరియు వ్రాయడం తెలిసిన వారు అర్హులు, అని ఆయన తెలిపారు వీరదరికీ సత్య సాయి కాంటీన్ ( ఓల్డ్ ), నియర్ మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ , ఏటీఎం, ఓపిపి వైస్సార్ ఆడిటోరియం, న్యూ రిమ్స్, కడప నందు ఇంటర్వ్యూలో జరుగుతాయని తెలిపారు.

# పర్యావరణ సహితంగా యురేనియం ప్రాజెక్ట్‌ను నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



పులివెందుల,వేముల, మేజర్‌న్యూస్ : పర్యావరణ సహితంగా వేముల మండలం తుమ్మలపల్లి లోని యురేనియం (యు సి ఐ ఎల్) ప్రాజెక్టు ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించి సంబంధిత అధికారులతో ప్రాజెక్ట్ పనులు, ఉత్పత్తులు, ఇతర అంశాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... గనుల్లో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా భద్రత ప్రామాణాలను పాటించాలన్నారు.ప్రాజెక్టు నిర్వహణ, భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు. ప్లాంటేషన్( మొక్కల పెంపకం) కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు.అలాగే జిల్లా విపత్తు నిర్వహణ కమిటీతో సమన్వయం చేసుకుంటూ మాక్ డ్రిల్ లు నిర్వహించాలని అధికారులకు సూచించారు.మొదట యు.సి.ఐ.ఎల్ అధికారులు ప్రాజెక్టు పై పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. యురేనియం ప్రాజెక్టుకు ఏ పల్లెలు దగ్గరగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై ఆరా తీశారు.300 ఎకరాలలో తుమ్మలపల్లి వ్యాలీలో నూతన వ్యర్థపదార్థాల స్టోరేజ్ ప్రాంతాన్ని గుర్తించినట్లు కలెక్టర్ కు తెలుపగా ఇప్పటినుంచే సర్వే పనులు మొదలుపెట్టి అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు.రోజుకు ఎన్ని టన్నుల యురేనియం ఉత్పత్తి అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు.అలాగే గనుల్లో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఎన్ని షిఫ్ట్ లు నిర్వహిస్తున్నారని అధికారులు అడిగితెలుసుకున్నారు.వెంటిలేషన్,హానికర వాయువులు, అంబులెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసుల రావు,యుసీఐఎల్ అధికారులు సుమన్ సర్కార్, కిషోర్ భగత్, శ్రీకాంత్, మాతి వన్నన్ సంజయ్ చటర్జీ, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 30, 31, ఫిబ్రవరి 01న

# శ్రీశ్రీశ్రీ పాలేటమ్మ ప్రతిష్ఠ మహోత్సవాలు

### ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాక



చిన్నమండం, మేజర్‌న్యూస్ : చిన్నమండం మండలం పడిపటికోన కస్పాలో వెలసిన శ్రీశ్రీశ్రీ పాలేటమ్మ మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని నిర్వహకులు బోడిచెర్ల రామమూర్తి స్వామి, మధుసూధన్ రావులు తెలిపారు. ఈ మహోత్సవాలకు రాష్ట్ర రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిరు. మహోత్సవాల సందర్భంగా జనవరి 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి కలశ రాధన, జపారాయణాధులు, జలాధివాస ము, క్షిరాధివాసము, దేవతామూర్తుల మంత్ర హెూమములు, మంగళహారతలు తదితర కార్యక్రమములు నిర్వహించనున్నామన్నారు. ఫిబ్రవరి 01వ తేదాన ఉదయం 10.05 నిమిషముల నుండి 11.30 గంటలలోగా ప్రాణ ప్రతిష్ఠ కలశ ఉద్వాసన, కలశ మార్జన, అభిషేకము పూజ, మహామంగళ హారతి, తీర్థ ప్రసాము వినియోగము ఉంటుందని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రుకావాలని కోరారు. ఈ మహోత్సవాల సందర్భంగా, 30,31, ఫిబ్రవరి 01 తేదీలలో అన్న కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని నిర్వహకులు బోడిచెర్ల రామమూర్తి స్వామి తెలిపారు.

# జగన్ పరిపాలనలో రాష్ట్రం అప్పుల పాలు

### ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా



కమలాపురం, మేజర్‌న్యూస్ : జగన్ ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం అప్పుల పాలయి ఆర్థిక వ్యవస్థ దీవాలు తీసిందని ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా , టిడిపి మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అప్పులు తెచ్చిన అప్పులకే వడ్డీలు కట్టుకుంటూ వారు చంద్రబాబు నాయుడు అప్పులు చేస్తున్నాడని మాట్లాడం విడ్డూరంగాఉందన్నారు ఇప్పటికే సూపర్ సిక్స్ పథకా లు అమలవుతున్నాయని మీ మాదిరి ప్రతి సంవత్సరం 250రూపాయలు పెంచుకుంటూ పోలేదు అని, పింఛను 3000 నుండి 4000 రూపాయలు ఒక్కే సారి పెంచి ఇస్తున్నామని తెలిపారు చెప్పిన విధంగానే , ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి చెయ్యడం జరుగుతోంది అని తెలియజేసారు. ఇవే గాక గోకులాలు, ఇండ్లు ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పథకాలను, 6 నెలలోనే ప్రభుత్వం నెరవేర్చిందని అలాగే త్వరలోనే మిగతా పథకాల్ని అమలు చేస్తారని తెలిపారు, గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ పరిపాలనలో ఉన్న బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు జగన్ పుణ్యమా అని . అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడిందని ఎద్దేవ చేశారు ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందనారు. అయినా కూడా ప్రజలకి ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదాయం పెంచడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.. అందులో భాగంగానే దావోస్ పర్యటనలో అనేక కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నవి. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం అప్పులు చేయలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని తెలిపారు చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని వారు తెలిపారు. పై కారణాలన్నింటివల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసింది. ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైంది. ప్రజలపాలిట శాపంగా మారిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుని కలిసిన సుగవాసి

### రాజంపేటలోని సమస్యలను పరిష్కరించాలని వినతి



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుని బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం కలిసి ఘనంగా సత్కరించారు. తదినంతరం రాజంపేట నియోజకవర్గం లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్న సిఐ, ఎస్ఐ,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం వారి సొంత ఖర్చులతో ఒక ఆటోకు రోడ్డు భద్రత కు సంబందించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండాలని పోరుమామిళ్ల లోని వివిధ కూడళ్ళలో ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని, అతివేగంగా వాహనాలు నడప రాదని, చిన్న పిల్ల లకు వాహనాలు ఇవ్వొద్దని, స్కూల్ పిల్లల్ని తీసుకొని పోయే బస్సు, ఆటో డ్రైవర్లు తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. వాహనాలలో బయలుదేరేటప్పుడు ఒక్కసారి మీ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని, ఒకరికి ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబమంతా బాధ పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఆ బాధను జీవితాంతం అనుభవించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# మట్కా రాస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



వల్లూరు, మేజర్‌న్యూస్ : అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వబోమని సీఐ రోషన్ అన్నారు, కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కమలాపురం సిఐ ఎస్ కె రోషన్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ ప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి వల్లూరు మండల పరిధిలోని గణేష్ పురం బస్టాండ్ సమీపంలో మూతపడిన పాత పెట్రోలు బంకు దగ్గర మట్కా రాస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసరు, ఈ సందర్భంగా సీఐ రోషన్ మాట్లాడుతూ మట్కా రాస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 50420 రూపాయల స్వాధీన పరచుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు, మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అనగా గ్యాంబ్లింగ్ మట్కా క్రికెట్ బెట్టింగ్ గంజాయి, అక్రమ ఇసుక రవాణా, అక్రమ మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు డయల్ 112 కు గాని, నెంబర్ 9121100529 నెంబర్ కానీ వల్లూరు పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలిపి వాటిని అరికట్టుటకు సహకరించలన్నారు, పై విధముగా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి పోలీస్ శాఖ తరపున తగిన పారితోషకము ఇవ్వబడుతుందని తెలిపారు..

## విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం బుధవారం ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ డి.చక్రపాణి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ (ఏపీ హెచ్.ఆర్.డి) డైరెక్టర్ జనరల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో అనేక ముఖ్యమైన విషయాలను చర్చించారు.ముఖ్యంగా,ఉద్యోగ అవకాశాలను సాధించాలంటే విద్యార్థులు నిత్యం తమను తాము నవీకరించుకోవాలనే అంశాన్ని ప్రస్తావించారు.ప్రస్తుత యుగంలో టెక్నికల్ ఫీల్డ్‌లో నిలదొక్కుకోవాలంటే మారుతున్న ట్రెండ్‌లను అర్థం చేసుకుని,కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంఅవసరమని పేర్కొన్నారు.అలాగే, విద్యార్థులు తమ లక్ష్యాలను సుస్పష్టంగా నిర్ధారించుకోవాలని, గ్రూప్-1 వంటి ప్రతిష్టాత్మక ఉద్యోగాల కోసంప్రణాళికాబద్ధంగాచదివి,సమాజంలోనినిరుపేదలకు సేవ చేయాలని సూచించారు.ప్రభుత్వ సేవల్లో చేరడం ద్వారా ప్రజలకు న్యాయం చేయడమేఅసలైనవిజయమనిఆయనపేర్కొన్నారు.ఈకార్యక్ర మంలో ప్రజాసైన్స్ వేదిక స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.సురేష్ బాబు, ప్రొఫెసర్ జి.వెంకట శివ రెడ్డి,డాక్టర్ డి.చక్రపాణి,విశ్వం కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి, కళాశాలప్రిన్సిపాల్‌డి.రమణా రెడ్డి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంద్రవతి రత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం చిన్నాఓరంపాడు గ్రామానికి చెందిన ఇంద్రవతి రత్నమ్మ నిన్న ఆకస్మికంగా మరణించారని తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి . ఈ కార్యక్రమం ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్కొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ మార్గాని సోమశేఖర్

– శుభాకాంక్షలు తెలిపిన నగర,జిల్లా కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజ కవర్గం, పెద్ద మండ్యం మండలానికి చెందిన డాక్టర్ మార్గాని సోమశేఖర్ నియమితులయ్యారు. విశాఖపట్నంలో ఈనెల 24 నుండి 26 వరకు జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలలో ఈ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షులు నూజిల్లా శ్రీనివాస్ ప్రకటించారు.గతంలో సోమశేఖర్ తిరుపతి నగర అధ్యక్షులుగా, జిల్లా ప్రముఖ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు.వీరు గతంలో కూడా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి,తిరిగి రెండవసారి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు.ఈ సందర్భంగా పలువురు నగర,జిల్లా కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## కస్తూర్భా పాఠశాల ప్రిన్సిపాల్,వార్డెన్లను విధుల నుంచి తొలగించాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యదర్శి మాధవ్ కుమార్,గర్ల్స్ కన్వీనర్ భవిత డిమాండ్




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని,గురుకుల పాఠశాలలను గాలికి వదిలేసిన అన్నమయ్య జిల్లా డిఇఓ,జిసిడిఓలను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కస్తూర్బా గురుకుల విద్యాలయాల్లో ఆడిట్ విచారణ ఈనెల 20 నుండి 23 వరకు జరిగింది.ఈ సందర్భంగా పీటీఎం, ములకల చెరువు గురుకుల పాఠశాలలో అనేక అక్రమాలు జరిగినట్లు,పీటీఎం గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఎస్ఓ విద్యార్థుల చేత వెట్టిచాకిరి చేపించుకోవడమే కాకుండా కులం పేరుతో బూతులు తిడుతూ వేధింపులకు పాల్పడుతోందని విద్యార్థులు,తల్లితండ్రులు ఆడిట్ కమిటీ ముందు వాపోయారన్నారు. ములకల చెరువు గురుకుల పాఠశాలలో కూడా చాకిరీ చేపించుకుంటూ,స్నానం చెయ్యాలంటే 100 రూపాయలు,సౌకర్యాలు కావాలంటే 500 రూపాయలు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారి,గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (జీసీడిఓ)లు నిమ్మకు నీరెతినట్లు వ్యవహారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కస్తూరిబా గురుకుల పాఠశాలల నుండి భారీగా ముడుపులు వస్తున్నందునే జిల్లా డిఇఓ,జిసిడిఓలు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే అనుమానం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ స్పందించి విచారణజరిపించిచర్యలుతీసుకోవాలనిడిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. మదనపల్లి సబ్ కలెక్టర్‌కార్యాలయండిటికివినతిపత్రంఅందచేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నవదీప్,నవ్య,సాయికిరణ్,తదితర ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## మిట్స్ లో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ అనే అంశంపై వర్క్‌షాప్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ : రివ్యాంపింగ్ కరికులం,బోధనా శాస్త్రం మరియు మూల్యాంకనం అనే అంశంపై బుధవారం వర్క్‌షాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వై.నరసింహులు,డైరెక్టర్,యుజిసి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్,హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ రాయలసీమ విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్,కర్నూలు,ఆంధ్రప్రదేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థలలో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ సీఆర్‌ఎఫ్) అమలు గురించి అవగాహన కల్పించడం మరియు చర్చించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. బహుళ విభాగ విద్య,నైపుణ్య ఆధారిత అభ్యాసం విద్యామార్గాల్లో ఆవశ్యకతను ప్రోత్సహించడంలో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ సీఆర్‌ఎఫ్) యొక్క ప్రాముఖ్యతను అధ్యాపకులకు వివరించారు.ఈ ఫ్రేమ్‌వర్క్ జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) 2020తో సమానంగా ఉంటుందని, సాధారణ,వృత్తి అనుభవపూర్వక అభ్యాసాన్ని క్రెడిట్ ఆధారిత గుర్తింపుతో సమగ్రపరచడం ద్వారా విద్యకు సమగ్రమైన సమగ్ర విధానాన్ని నిర్ధారిస్తుందన్నారు.పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక పునర్నిర్మాణం, ప్రభావవంతమైన జ్ఞాన బదిలీ కోసం వినూత్న బోధనా విధానంవిద్యార్థులసామర్థ్యాలనుఅంచనావేయడానికి ఫలితాల ఆధారిత అంచనాలు ముఖ్య ఉద్దేశ్యమన్నారు.విద్యార్థుల అభ్యాస ఫలితాలు,ఉపాధి సామర్థ్యం ప్రపంచ పోటీతత్వాన్ని పెంచే ప్రగతిశీల విద్యాసంస్కరణలను స్వీకరించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, అడ్వైసర్ కృష్ణారావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ డాక్టర్ కమల్ బాషా,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం కళాశాలలో వసతులు



- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 92వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలు నిరాశ చేయకుండా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులకావాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులకు ఎటువంటిఅనుమానాలుఉన్నవెంటనే అధ్యాపకులకు తెలియజేసి డౌట్ క్లియర్ చేసుకోవాలన్నారు. మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్, ఎంసెట్ లలో మంచి ర్యాంకులు సాధించి వివిధ హోదాలలో ఉన్నారని మీరు కూడా బాగా చదివి మంచి ఉద్యోగాలు పొంది అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు కళాశాల యాజమాన్యం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుణ్ణి కొట్టి చంపేసిన పవన్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

– తక్షణమే ఈ సంఘటనపై హోంమంత్రి స్పందించాలి – బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు డిమాండ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రమణ మృతదేహాన్ని భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు సందర్శించి నివాళులర్పించారు.అనంతరం పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, సదుం మండలం, నడిగడ్డ నివాసి ఎస్. రమణకు చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని,దీంతో దళితుడు రమణ "హై కోర్టు"ను ఆశ్రయించడంతో ఇటీవల హై కోర్టు దళితుడు రమణకు అనుకూలంగా ఆర్డర్ ఇవ్వడంతో నిన్న దౌర్జన్యంగా రమణ భూమిని దున్నేందుకు పవన్ కుమార్ రెడ్డి ప్రయత్నించడంతో దళిత రైతు రమణ అడ్డుకోవడంతో దీంతో ఆగ్రహించిన సదరు పవన్ కుమార్ రెడ్డి దళితుడు రమణను కొట్టి చంపేయడం చాలా బాధాకర విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సంఘటనపై హోం మంత్రి , డీజీపీ , జిల్లా ఎస్పీ వెంటనే ఈ దారుణంపై స్పందించి రమణను కొట్టి చంపిన పవన్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా దళితుడు రమణ కుటుంబానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు కాంపంజేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వీరు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పాలకుంట ఆనందకుమార్,పల్లె పోగు హరినాథ,సదుం రెడ్డప్ప,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం చేసిన మితిమీరిన అప్పులతో రాష్ట్ర ప్రజలపై భారం

– తంబళ్లపల్లి టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆరోపణలు




**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** గత ఐదేళ్ల కాలంలో జగన్ సర్కారు భారీగా తమ పథకాలను అమలు చేసేందుకు లక్షల కోట్లుఅప్పు చేసింది. దాని భారం వాటి వడ్డీలు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెల్లించవలసి వస్తోందని తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి తెలిపారు.బుధవారం ములకల చెరువులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడునెలల్లో ఆరోగ్యశ్రీ ధాన్యం బకాయిలు ఫీజు రియంబర్స్మెంట్‌లో లాంటివి జగన్ ప్రభుత్వ బకాయిలను కూటమి ప్రభుత్వం రూ.22 వేల కోట్ల బకాయిలను చెల్లించిందన్నారు.ప్రస్తుతం అప్పులు కూడా పుట్టని స్థితి జగన్ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఏర్పడించింది.ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు మరియు వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని,ఇవన్నీ కూటమి ప్రభుత్వానికి గుదిబండలా మారాయి.రూ.10 లక్షల కోట్లు అప్పు ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు మరియు వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం ఇవన్నీ కూటమి ప్రభుత్వానికి ఆర్థిక వ్యవస్థ దివాలా తీసేవిధంగా మారాయి. ఫీజు రియంబర్స్మెంట్ లో ఆరోగ్యశ్రీ బకాయిలు ధాన్యం బకాయిలు ఉద్యోగులకు బకాయిలు ఇరిగేషన్ కాంట్రాక్టులకు బకాయిలు గృహ నిర్మాణం బకాయిలు ఉపాధి హామీ పథకాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి అక్షరాల రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని వివరించారు. జగన్ విలాసాలకు ప్రజలసొమ్ము వాడుకున్నదిఅక్షరాల రూ. 19,871. 350 కోట్లు ప్రజల సొమ్ము బకాయిలు మిగిల్చి పోయారు. ఐదేళ్లఅధికారాన్ని అడ్డుపెట్టు కొని ప్రజాధనాన్ని కొల్లగొట్టారు.దీనిలో జగన్ రెడ్డి కుటుంబ సభ్యులు భుకేటాయింపులు , గనులు, తవ్వకాలు,సోలార్ అనుమతులు ఇలా ప్రతి దాంట్లో అశ్రితపక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించుకున్నారు.ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారు రేషన్ బియ్యం లోచేతివాటంచూపించారు.చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్ప డ్డారు. వీటన్నిటివల్లఆంధ్రప్రదేశ్‌రాష్ట్రఆర్థిక పరిస్థితి దివాలాతీసేస్థితికివచ్చిందన్నారు.ఈ సమా వేశంలో తంబళ్లపల్లినియోజకవర్గంతెలుగుదేశం ఇంచార్జ్ దాసరిపల్లిజయచంద్రారెడ్డితో పాటు కూటమి ప్రభుత్వంనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన తంబళ్లపల్లె తెలుగుదేశం నాయకులు

– నియోజకవర్గం సమస్యలను చక్కదిద్దాలని వినతి





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ లను బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల నియోజకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాలు వారికి వివరించి చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన బ్యానర్లను ధ్వంసం చేసిన విషయాన్ని,తెలుగు టిడిపి నాయకులపైనే కేసులు పెట్టిన వివరాలను వారికి వెల్లడించారు. నియోజకవర్గం పరిస్థితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని చక్కదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని,పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ, నారాయణ స్వామి రెడ్డి,ఆనంద్ రెడ్డి,మరియు రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులుటి.సుదర్శన్‌రెడ్డి,రాజా చానక,కురువ ప్రకాష్,దీపక్ రెడ్డి, నటరాజ్ నాయక్,మనోహర్ నాయక్,మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప,కుడుం రంజిత్,మాజీ సర్పంచ్ రమణ,బస్సు బయ్యా రెడ్డి,తంబళ్లపల్లె వెంకటరెడ్డి, పురుషోత్తం,నారా శ్రీనివాసులు,ఓబులేసు మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బోధనేతర సిబ్బందికి శిక్షణ





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బోధనేతర సిబ్బందికి “ఆచరణ నియమావళి మరియు నైతికత” (కోడ్ ఆఫ్ కండక్ట్ అండ్ ఎథిక్స్)పై బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి కలికిరి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాలిటీ ఎస్.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఉద్యోగాలలో నైతిక విలువలు,విధి నిర్వహణలో బాధ్యతలు,మరియు నైతికతకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన ప్రాముఖ్యతను వివరించారు.విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో బోధనేతర సిబ్బంది సిబ్బంది మంచిగా మెలగాలని,విద్యార్థుల పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు.విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా బోధనేతర సిబ్బంది తమ విధు లను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో కలికిరి పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసులు,విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,డీమ్ ఎఫ్.డి.పి డా.టి.శ్రీనివాసులు రెడ్డి మరియు బోధినేతల సిబ్బంది పాల్గొన్నారు

# ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

– అంగళ్లు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి టి.నాగజ్యోతి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ప్రజలు ఆయుర్వేద వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట మండలం అంగళ్లు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి టి.నాగజ్యోతి కోరారు.బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఏలాంటిఅనారోగ్యపరిస్థితులుఉన్న ఆయుర్వేదంలో వైద్యం అందుబాటులో ఉందని సూచించారు. ప్రస్తుతం అంగళ్లు ఆయుర్వేద ప్రభుత్వ వైద్యశాల నందు పిల్లలు మహిళలు పెద్దలకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా చలికాలంలో సంక్రమించే సీజనబుల్ జబ్బులకు ఆయుర్వేద వైద్యంలో చక్కటి వైద్యం అందుబాటులో ఉందని ఉపయోగించు కోవాలన్నారు. అలాగే మహిళలకు సంబంధించి మందులు ఉన్నాయని,విద్యార్థులకు మేదో వికాసానికి దోహదపడే మందులు ఆయుర్వేదంలో ఉన్నాయన్నారు.అంగళ్లు పట్టణం స్థానిక పశు వైద్యశాల సమీపంలో గల ఇంది రాపురం నందు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఆయుర్వేద మందులు పద్ధతి ప్రకారం వాడుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు. ఆయుర్వేద మందులు వాడటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. యాంత్రిక జీవనంలో నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు ఆయుర్వేదంలోనూ నివారణ మార్గాలు మందులు ఉన్నాయని తెలిపారు.

# నప్స్ యాప్ పై రైతులకు అవగాహన కలిగించాలి



**రామాపురం మేజర్ న్యూస్:** జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ ( నప్స్ ) యాప్ పై రైతులకుఅవగాహన కలిగించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు మండలంలోని చిట్లూరు నల్లగుట్టపల్లి రైతు సేవా కేంద్రాలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ చీడ పీడ పురుగుల నిఘా వ్యవస్థ యాప్ తో పంటలు ఆశించిన చీడపీడల ఉధృతి నివారణకు తీసుకోవలసిన చర్యలు తెలుసుకోవచ్చని రైతులకు ఈ యాప్ గురించి అవగాహన కలిగించాలని ఈ క్రాప్ లో నమోదు చేసిన ప్రతి పంటకు రైతు తప్పనిసరి చేయించాలనిరైతుసేవసిబ్బందినిఆదేశించారుఅనంతరంచిట్లూరు గ్రామంలోక్షేత్ర స్థాయిలో పర్యటించి కంది పంటను పరిశీలించి దిగుబడి అంచనా వేసి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు ఆయన వెంట లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు యం జయరాణి మండల వ్యవసాయ అధికారి వై నాగమణి రెండు గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** కడప భారతి హాస్పిటల్ సహకారంతో స్థానిక యెస్డికెఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని ఎంపిపి గాలివీటి రాజేంద్రనాధ్ రెడ్డి, విఆర్డియెస్ సురేంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతి హాస్పిటల్ వారు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు.వైద్య శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 26మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి ఆరోగ్యశ్రీ ద్వార ఉచితంగా ఆపరేషన్, భోజన వసతి, మందులు అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి, ఎన్ యెస్ యెస్ విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది చాంద్ బాష, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రమశిక్షణతో కూడిన విద్యలో స్పీడ్ పెంచాలి కానీ తల్లిదండ్రులు కడుపుకోతను కాదు

ఎస్సై లోకేష్ రెడ్డి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లోని యువత డ్రైవింగ్ లో స్పీడు కాదు క్రమశిక్షణతో కూడిన విద్యలో స్పీడు పెంచాలని యాక్సిడెంట్లు చేసి నమ్ముకున్న తల్లిదండ్రులకు కడుపు కోత మిగల్చరాదని ఎస్ఐ లోకేష్ రెడ్డి సూచించారు.బుధవారం ఆయన తంబళ్లపల్లె-మదనపల్లి ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేని, రికార్డులు లేని వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వారిని గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారికి హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమని ప్రాణం పోతే తిరిగి రాదని మీ భార్య బిడ్డలు, తల్లిదండ్రుల పరిస్థితి గుర్తించాలని హితవు పలికారు. భవిష్యత్తులో రోడ్లపై అతివేగం, హెల్మెట్ లేని ప్రయాణం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటో వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించరాదని, రికార్డులు సక్రమంగా లేకపోయినా వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత సూచనలను తప్పక పాటించి క్షేమంగా ఇంటికి చేరాలని సూచనలు చేశారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్ భాష, హెడ్ కానిస్టేబుల్ శంకర్, గోపాల్, సిబ్బందిరాజేష్, రమణ, వెంకటేష్, రామిరెడ్డి, రాఘవ, శివారెడ్డి లు ఉన్నారు.



# టిడిపితోనే బీసీలకు సాధికారిత వచ్చిందనడం ఆపద్దం

## కాంగ్రెస్ తోనే బీసీ లకు సాధికారిత వచ్చింది. వేలూరు శ్రీనివాసులరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పులివెందుల, మేజర్‌న్యూస్: టిడిపి తోనే రాష్ట్రంలో బీసీ లకు రాజకీయ,ఆర్థిక,సామాజిక సాధికారిత వచ్చిందని కేంద్ర మంత్రి రాం మోహన్ నాయుడు,మరి కొంత మంది టిడిపి నాయకులు వ్యాఖ్యానించడంలో వాస్తవం లేదు. బీసీలకు రాష్ట్రంలో సాధికారిత కల్పించింది కాంగ్రెస్ పార్టీనేని వేలూరు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 23-7-1970న జీవో 1793 ద్వారా బీసీ లకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది.అప్పటికి టిడిపి, బిజెపి, వైకాపా, జన సేన పార్టీలు పుట్టనే లేదు.ఈ జీవో వల్ల లక్షలాది మంది బీసీలు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారు. 1987లో యన్టీ ఆర్ స్థానిక సంస్థల్లో బీసీ లకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించింది వాస్తవం. కానీ 1993లో కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిందన్నారు. దీనివలన లక్షలాది మంది బీసీలు సర్పంచులుగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌లుగా, మున్సిపల్ చైర్మన్లుగా,మేయర్లుగా ఎన్నికయ్యారు. 2008కి ముందు యస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్ పథకం వుండేది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం యస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు కూడా ఫీజ్ రీయంబర్స్‌మెంటు, స్కాలర్షిప్ పథకాలు ప్రవేశ పెట్టింది. దీనివలన లక్షలాది మంది బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందార న్నారు. 1968 లోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమీషన్ ఏర్పాటు చేసింద న్నారు. 1974లో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. 1975లో బీసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసిందన్నారు. 2009లో ఉప్పర, వాల్మీకి, పూసల, భట్రాజుల కార్పొరేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. బీసీలకు రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, దోబీఘాట్లు, స్టడీ సర్కిల్లు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయన్నారు. బీసీల ఆరాధ్య దైవం జ్యోతి రావు పూలే జయంతిని, వర్ధంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాబట్టి ఏ విధంగా చూసినా బీసీలకు సాధికారిత కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని వేలూరు శ్రీనివాసులు అన్నారు.

# ముఖ్యమంత్రి మొదటి సంతకం ఎమైంది? మెగా డిఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలి - డివైఎఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా మెగా డీఎస్సీపై చేసిన మొదట సంతకం హామీ ఎమైందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ విమర్శించారు. బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగులోని ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి నిజాముద్దీన్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెగా డీఎస్సీ కోసం గత ప్రభుత్వంలో అనేక పోరాటాలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు.మెగా డీఎస్సీ పోరాటం ఎన్నికల ముందు రాజకీయ ఎజెండాగా మారిందని గుర్తుచేశారు.ఆనాడు మేము అధికారంలోకి వస్తే మొదటగా అమలు చేసేది మెగా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల ముందు యువతకు హామి ఇచ్చి నేడు కాలయాపన చేయడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే డిఎస్సీ లేక ఏడేళ్లు అవుతుందని ఇంకా ఓపిక పట్టే పరిస్థితి యువతకు లేదని పోరాటాలతోనే ప్రభుత్వానికి సమాధానం చేబుతాం అని హెచ్చరించారు.కనీసం విద్య శాఖ మంత్రి అయినా పలానా రోజు డిఎస్సీ షేడ్యూల్ ఇస్తామని చెప్పే ప్రయత్నం చేయడం లేదు విమర్శించారు.రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చదవాలా.. వద్దా.. తెలియక గందరగోళంలో డిఎస్సీ అభ్యర్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 117 రద్దు చేసి ప్రభుత్వ విద్య రంగాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ పట్టణ నాయకులు సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధన భాజపా తోనే సాధ్యం

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి మేజర్ న్యూస్:రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. దేశ వ్యాప్తంగా భాజపా నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్‌లో భాగంగా వేంపల్లిలో బీజేపీ నేతలు అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ 75 సంవత్సరాల భారత రాజ్యాంగ ప్రస్థానంలో జాతి జీవనాన్ని మౌలికంగా ప్రభావితం చేసిన హిందూ కోడ్ బిల్, మౌలిక విధులు, పంచాయతీరాజ్ వ్యవస్థ వికెంద్రీకరణ, కేంద్రీకృతప్రణాళికాబద్ద ఆర్థిక విధానాలకు స్వస్తి,ఆర్టికల్370 రద్దుమొదలైన రాజ్యాంగ సంస్కరణలు మహోన్నత గ్రంథమైన రాజ్యాంగం స్ఫూర్తితో అమలులోకి వచ్చాయని తెలిపారు. 60సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ అంబేద్కర్‌ను గౌరవించలేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రధాని వాజపేయ్ అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించిందని తెలిపారు. తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు భావి తరాల వారికీ తెలిసేలా అంబేద్కర్ పంచ తీర్థ పేరుతొ ఐదు చోట్ల ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజారంజక స్కీములు పెట్టి సూపరిపాలన అందిస్తాంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ విమర్శించడమే పనిగా పెట్టుకుందన్నారు. మొన్న ఉత్తరాఖాండ్ ఎన్నికల ప్రచారంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మైనార్టీటీలను మెప్పించేందుకు మెజార్టీ హిందువుల మనో భావాలను హననం చేసేలా వ్యాఖ్యాణించడం దారుణమన్నారు. మీ హయాంలో ప్రభత్వ డబ్బులతో మక్కాకు, జరూసలేం యాత్రలకు వెళ్ళినపుడు పేదరికం తగ్గిందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, లక్ష్మి రెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్. మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, చరణ్, రంగారెడ్డి ప్రసాద్ సూరి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ నేతకు ఘన సన్మానం



వేంపల్లె మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషాకీ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి ఆధ్వర్యంలో మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బషాకీ శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై ఆశక్తి కనబరచి తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రుల ఆశయాలను, ఆకాంక్షలను తమ విలువైన విద్యతో నెరవేర్చాలని, అధ్యాపకులు చెప్పిన బోధనలు అర్థం చేసుకుని, అందుకు అనుగుణంగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వేములలో అరటి పరిశోధన పై రైతు సదస్సు



వేముల మేజర్ న్యూస్ : వేముల మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అరటి పరిశోధన స్థానం పులివెందుల ఆధ్వర్యంలో రైతు సదస్సు కార్యక్రమంను నిర్వహించారు. వేములలోని మండల ప్రజా పరిషత్ సభాభవనం నందు కదిరి బాబురావు కాలేజ్ చంద్ర శేఖరపురం గ్రామీణ ఉద్యాన కృషి అనుభవ, అవగాహనా కార్యక్రమం చేస్తున్నటువంటి విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరటి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ వి.యన్.పి శివరామకృష్ణ, పులివెందుల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ నాగరాజు, నాబార్డ్ డీడీఎం విహారి, పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి, అరటి పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రేష్మ ,కదిరి బాబురావు కాలేజ్ టీచింగ్ అసోసియేట్ అఖిల్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరటి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శివ రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే లాభాలని నేల యొక్క భూసారం ఏ విధంగా పెరుగుతుందని అలాగే మునుముందు రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలని తెలిపారు. అలాగే విద్యార్థులు తయారు చేసినటువంటి నమూనాలను పరిశీలించి అభినందించడం జరిగినది. పులివెందుల అరటి పరిశోధన స్థానంలో జరుగుతున్నటువంటి పరిశోధనలను రైతులకు వారు వివరించారు. ఉద్యాన కళాశాల పులివెందుల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ చిని పంటలో బెలుకును ఎక్కువగా వాడకూడదని, నీటిని తగిన మోతాదులో పెట్టాలని అనవసరమైన మందులను పిచికారి చేయకూడదని రైతులకి తెలియజేయడం జరిగినది. నాబార్డ్ డిడిఎం విహారి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా చేపడుతున్నటువంటి పథకాలను రైతులకు వారు వివరించడం జరిగినది. శాస్త్రవేత్త రేష్మా మాట్లాడుతూ విద్యార్థులు చేసినటువంటి పలు నమూనాల గురించి మరియు క్షేత్రస్థాయిలో వారు చేసిన పనులను రైతులకు వివరించడం జరిగినది. మరియు శిక్షణలో ఉన్న విద్యార్థులకు క్షేత్రస్థాయిలో రైతులు చేసినటువంటి పనులను విద్యార్థులకు నేర్పించినందుకు మరియు మంచి వసతిని కల్పించినందుకు రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విద్యార్థులు వారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన టువంటి విషయాలను నమూనాల రూపంలో రైతు సదస్సు వద్ద ప్రదర్శించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వేముల రైతు సోదరులు ఎర్రబెల్లి మరియు వేముల రైతు సేవ కేంద్రం ఉద్యాన సహాయకులు హారిక, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# కుంభ మేళా తొక్కిసలాట బాధాకరం

## జనసేన పార్టీ నేత డా.. దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్ : ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో చోటు చేసుకున్న తొక్కిసలాట బాధా కరమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి రవిశంకర్ మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్ట కరమ న్నారు.ఈ ఘటనలో 20 మందికి పైగా చనిపోయారని తెలిసి ఆవేదనకు గురయ్యానని చెప్పారు.రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభ మేళా కు వెళ్ళే భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మహా కుంభ సంఘం ఘాట్ వద్ద విపరీతంగా జనం రద్దీతో క్యూలైన్లలో ఉన్న సమయంలో ఒక్కసారిగా తోపులాట జరగడంతో బారికేడ్లు విరగడంతో ఈ సంఘటన జరగడం బాధాకరమని అన్నారు.కావున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో జనసేన కార్యకర్తలు నాగ మల్లికార్జున, మహేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కోణంలో రాచరికం సినిమా

### ప్రొడ్యూసర్ ఈశ్వర్



కడప, మేజర్‌న్యూస్: రాచరికం సినిమా కొత్త కోణంలో రాయలసీమ ఇతివృత్తాంతంగా మహిళా శక్తిని తెలియజేసే సన్నివేశంతో తీశామని యూనిట్ ప్రొడ్యూసర్ ఈశ్వర్, డైరక్టర్ సురేష్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల సీమకు చెందిన అనంతపురం జిల్లాలో ఒక సంఘటనను తీసుకుని మహిళా శక్తిని సినిమాలో చూపించామని పేర్కొన్నారు. హీరోయిన్ అప్సర రాణి మాట్లా డుతూ తొలిసారి కడపకు వచ్చామని చెప్పారు. దర్గాకు వెళ్లి ప్రార్థనలు చేశామని పేర్కొన్నారు. ఇది నా తొలి సినిమా అన్నారు. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు వస్తోందని చెప్పారు. ఆదరించాలని కోరారు. హీరో జయ శంకర్ మాట్లాడుతూ రాచరికం టీం ప్రమోషన్ కోసం వచ్చామని తెలిపారు. ఒక రోజు కడపలో స్టే చేస్తున్నామని చెప్పారు. రాయలసీమ నేపథ్యంలో తీసిన సినిమా ఇది అన్నారు. ఇప్పటి వరకు ఎవరూ చూపానీ ఇతివృత్తంతో తీశారన్నారు. బడ్జెట్ ఎక్కువ చాలా రిస్క్ తీసుకున్నామని తెలిపారు. ఒక కొత్త విషయాన్ని ప్రపంచానికి చెప్పడానికి ప్రయత్నం చేశామని చెప్పారు. సినిమా చూసి విజయవంతం చేయాలని కోరారు. యూత్, కొన్ని వర్గాలు ఓన్ చేసుకునేలా క్యారెక్టర్లు ఉంటాయి. ఇందులో మహిళా సాధికారిత ను అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. మీడియం థియేటర్ రైట్స్ కూడా తీసుకోవడం ఒక గొప్ప పరిణామమని తెలిపారు. వరుణ్ సందేశ్ నటన చాలా గొప్పగా చూస్తారని చెప్పారు.కొత్త కోణంలో ఉంటుందని పేర్కొన్నా రు. యాక్షన్ మూవీ కాదు, మహిళ ప్రధాన పాత్రతో కథనం నడుస్తుందని చెప్పారు.

## ఆకాశంలో విచిత్రమైన ఆకారం



వేంపల్లె మేజర్‌న్యూస్: సూర్యోదయ సమయంలో బుధవారం ఆకాశంలో ఒక విచిత్రమైన ఆకారం కనిపించింది. స్థానిక పాపాగ్ని నది ఒడ్డున ఉన్న ఎద్దుల కొండ కు ఎదురుగా ఉదయం 5:30 గంటల నుండి ఆరున్నర గంటల వరకు నాగుపాము పడిగేత్తి నట్లుగా ఈ ఆకృతి కనిపించింది. తిరుమల లోని తరిగొండ వెంగమాంబ అన్నదాన భవనంలో విశేషంగా ఆకర్షించే పెయింటింగ్ ఆకారంలో ఉందని ప్రజలు చర్చించుకుం టున్నారు. అంతే కాకుండా ఆ ఆకృతి నుంచి వెలుగైన కిరణాలు వచ్చి ఎద్దుల కొండపై పడ్డాయి. అవి గమ నించిన ఎద్దుల కొండపై ఉన్న వృషభ చలేశ్వర స్వామి ఆలయ వాచ్ మెన్ వెంకటేష్, సతీష్ లు తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించేందుకు ప్రయత్నించగా ఒక్కసారిగా వారి సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ అయినట్లు అయిపోయినాయి. ఒక గంట వరకు వారి సెల్ ఫోన్లు పనిచేయలేదు. ఈ విష యాన్ని స్థానిక ప్రజలకు తెలియజేశారు. అందరూ ఆసక్తిగా చూస్తూ ఈ దృశ్యాన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించినందుకు ఎగబడ్డారు. మౌని అమావాస్య రోజున ఆకాశంలో ఇలాంటి అద్భుతం జర గడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. 8 సంవత్సరాలకు ఒకసారి మౌని అమా వాస్య వస్తుందని ఆలయ అర్చకులు హరి ప్రవీణ్, శంకరమంచి ప్రసాద్ శర్మలు చెబుతున్నారు. ఇలాంటి అమావాస్య రోజున ఆకాశంలో వింతైన దృశ్యాలు కనిపించడం మామూలే అని అన్నారు.

## నేడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామపం చాయతి ఎస్ వెంకటాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నేడు మం డల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్‌లోని సంజీవిని మల్టీస్పెషాలిటి హాస్పిటల్ వైద్య బృందం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు కావున మండలంలోని ప్రజలందరూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు ఈ వైద్య శిబిరంలో పురిటి మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుమన్ కోట, జనరల్ మెడిసిన్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ వైవి సరస్వతి, స్త్రీ గర్భ సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ పవిత్ర, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్ జిత్ శాజీ తదితర వైద్యులు పాల్గొంటారని ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం ప్రారంభమై మధ్యాహ్నం1 గంట వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు

## వరి కోనలు తుంచి నాటడం వలన అధిక లాభాలు

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : రైతులు వరి నాటు సమయంలో కొనలు తుంచి నాటితే అధిక లాభాలు కలుగుతాయని మండలం వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మీరాపురం మరియు కమలాపురం గ్రామాలలో నిర్వహించారు క్షేత్ర స్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించారు ఆమె మాట్లాడుతూ వరి నాటు ప్రతి రెండు మీటర్లకి 30 సెంటీమీటర్లు వెడల్పు గల కాలి బాటలు తీయాల ని తెలిపారు. వరి నారు కొనలు తుంచి నాటడం వలన కాండం తులసి పురు గు గుడ్డు దశను నివారించవచ్చని తెలిపారు. పొలం గట్ల పైన కలుపు లేకుం డా శుభ్రపరచుకోవాలని దీనివలన పాము కూడా తెగులు వ్యాప్తిని నివారిం చవచ్చని తెలిపారు. సిఫారసు మేరకు రసాయనికి ఎరువులను వినియోగిం చాలని తెలిపారు. బాసరపు ఎరువులను పై పాటుగా వేయరాదు. నత్రజని ఎరువులు మూడు సమభాగాలుగా చేసి నాటుటకు ముందు దమ్ములను దు బ్బు చేసే దశలోను అంకురం దశలో బురదపదునులో వేయాలనారు . పొటా ష్ ఎరువులను రేగడి నేలలు అయితే ఒకేసారి పూర్తిగా వేయాలి. తేలిక భూములలో అయితే ఆఖరి దమ్ములో సగం అంకురం ఏర్పడే దశలో మిగిలిన సగం వేయాలి. ప్రతి మూడు సీజన్లకు ఒకసారి ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ ను ఆఖరి దమ్ములు వేయాలనారు . పైరుపై జింకు లోపల లక్షణాలు కనిపించిన వెంటనే ఒక లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ మరియు 5 -10 గ్రాముల 19.19.19 కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలనారు . జింకు మరియు బాసర ఎరువుల వినియోగం మధ్య మూడు రోజుల వ్యవధిని పాటించాలి. జింక్ ని పిచికారి చేయనప్పుడు ఇతర క్రిమిసంహారక మందులతో కలకూడదానారు . ఎకరానికి నాలుగు లిం గాకర్షణ బుట్టలను వినియోగించాలి. చీడపీడల నివారణకు అవసరాన్ని బట్టి మాత్రమే రసాయనిక క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలని తెలిపా రు వరి పొలం గట్ల పై బంతి చామంతి అలసంద నువ్వు మొదలైన మొక్కల ను నాటాలి దీనివలన మిత్ర పెరుగుల అభివృద్ధి పెరుగుతుంది. ఈ కార్యక్ర మంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శివరంజని, ఇందిర మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోనీ, గంగావతి, రైతులు పాల్గొన్నారు.

## టీటీడీ జేఈఓను కలిసిన మలినేనిపట్నం రామాలయ కమిటీ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతి ఎస్ వెంకటాపురంలోని మలినేనిపట్నం రామాలయ కమిటీ నిర్వాహకులు బుధవారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మంను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 13,14,15 వ తేదీలలో రామాలయ నూతన విగ్రహ ప్రతిష్ట చేస్తుండడంతో టీటీడీ జేఈవో వీర బ్రహ్మంని కలిసి ఆలయానికి సంబంధించిన సీతారామ లక్ష్మణ స్వామి నూతన విగ్రహాలను, మైక్ సౌండ్ సిస్టం, గొడుగులను మం జూరు చేయాలని విన్నవించడంతో వెంటనే మంజూరు చేసి టీటీడీ వెహికల్ ద్వారా ఆలయానికి పంపించడం జరిగిందని అడిగిన వెంటనే స్పందించి ఏర్పాటుచేసిన టీటీడీ జేఈవో వీర బ్రహ్మయ్య గారికి మలినేని పట్నం ప్రజల తరపున ధన్యవాదాలను ఆయనకు తెలిపారు.

## పర్యావరణ సహితంగా యురేనియం ప్రాజెక్ట్ ను నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వేముల, మేజర్‌న్యూస్: పర్యావరణ సహితంగా యురేనియం (యుసిఐఎల్) ప్రాజెక్టును నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించి సంబంధిత అధికారులతో ప్రాజెక్ట్ పనులు, ఉత్పత్తులు, ఇతర అంశాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ గనుల్లో ఎలాంటి ప్రమాదాలు తలెత్త కుండా భద్రత ప్రామాణాలను పాటించాలన్నారు.ప్రాజెక్టు నిర్వహణ, భద్రతా పరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు. ప్లాంటేషన్( మొక్కల పెంపకం) కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేప ట్టాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.యురేనియం గనుల వల్ల పరి సర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు.అలాగే జిల్లా విపత్తు నిర్వహణ కమిటీతో సమన్వయం చేసుకుంటూ మాక్ డ్రిల్‌లు నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. మొదట యు.సి.ఐ.ఎల్ అధికారులు ప్రాజెక్టు పై పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. యురేనియం ప్రాజెక్టుకు ఏ పల్లెలు దగ్గరగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరే జ్ సామర్థ్యం వంటి అంశాలపై ఆరా తీశారు.300 ఎకరాలలో తుమ్మలపల్లి వ్యాలీలో నూతన వ్యర్థప దార్థాల స్టోరేజ్ ప్రాంతాన్ని గుర్తించినట్లు కలెక్టర్ కు తెలుపగా ఇప్పటినుంచే సర్వే పనులు మొదలు పెట్టి అందుకు సంబం ధించిన పనులు పూర్తి చేయాలన్నారు.రోజుకు ఎన్ని టన్నుల యురేని యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు.అలాగే గనుల్లో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు. ఎన్ని షిఫ్ట్ లు నిర్వహిస్తున్నారని అధికారులు అడిగి తెలుసు కున్నారు.వెంటిలేషన్,హానికర వాయువులు, అంబులెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసుల రావు,యుసీఐఎల్ అధికారులు సుమన్ సర్కార్, కిషోర్ భగత్, శ్రీకాంత్, మాతి వన్నన్ సంజయ్ చటర్జీ, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన లింకా బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహిత పెనుబాల విజయ్‌కుమార్



కడప, మేజర్‌న్యూస్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇ.జి. అశోక్‌కుమార్‌ను బుధవారం దళిత నాయకులు లింకా బుక్‌ఆఫ్ రికార్డు అవార్డు గ్రహిత పెనుబాల విజయకుమార్, ఆయన తనయుడు బిజువేంద్ర కుమార్‌లు ఎస్పీకి శాలువ, పూలబొకేతో అభినందించారు. ఈ సందర్భంగా పెనుబాల మాట్లాడుతూ గతంలో కడప డిఎస్పీగా నిర్వర్తించి అందరి మన్ననలు పొందారని, ఎంతో పేద ప్రజలకు న్యాయం చేకూరిందన్నారు.

## వాహనంతో సహా ఐదు లక్షలు విలువ చేసే శ్రీగంధం పట్టివేత




**పీలేరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు మండలం అటవీ అధికారి సంచార దల నిఘా విభాగం (ఫ్లయింగ్ స్క్వాడ్) డీఎఫ్ఓ ఎం గురు ప్రభాకర్ కు వచ్చిన రాష్ట్ర సమాచారం మేరకు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంకల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో రాత్రి 11 గంటల ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా పీలేరు వైపు నుండి వేగంగా ఒక కారు రావడంతో అనుమానంగా ఉండడంతో కారును వెంబడించగా వేగంగా సదుం రోడ్డుకు మళ్లించి కల్లూరు లోని దిగువీధిలోకి కారును ఆపి చీకట్లో పారిపోయారు. ఆ కారును పరిశీలించిన అందులో మూడు బస్తాలలో 43 కేజీలు గలశ్రీగంధం ఉంది. వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దాడులలో ప్రతాపు, నందీశ్వరులు, సురేష్ రాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులో కొలతలు తూనికల శాఖ ఇన్స్పెక్టర్ తనిఖీలు

**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు పట్టణంలోని పలు దుకాణాలలో ఉన్న తూకపు యంత్రాలను తూనికలు కొలతల శాఖకు చెందిన ఇన్స్పెక్టర్ నాగరాజు బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు.పట్టణంలోని 45 దుకాణాలలో తనిఖీలు చేసి యంత్రాలను సర్టిఫై చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన వారు కూడా ఈ నెలాఖరులోగా తమ యంత్రాలను కొలతలు తూనికల శాఖ వద్ద సర్టిఫై చేయించుకోవాలని ఆయన సూచించారు. అలా చేయించుకోని వారిపై దాడులు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.



## విద్యార్థుల తాగునీటి కష్టాలు తీర్చిన కనుగొండ మద్దిరెడ్డి

- సొంత నిధులతో ఏర్పాటు చేసిన పైప్ లైన్ ప్రారంభం
- హాజరైన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థుల సౌకర్యార్థం మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుకొండ మద్దిరెడ్డి రూ. 50 వేల సొంత నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్ ప్రారంభించారు. బుధవారం ఎంతో అట్టహాసంగా తాగునీటి పైప్ లైన్ ప్రారంభించి హైస్కూల్లో తాగునీటి పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా దాత మద్దిరెడ్డిని పలువురు సన్మానించి అభినందించారు.తాను చదివిన పాఠశాలకు పూర్వవిద్యార్థిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని కొనియాడారు. మద్దిరెడ్డి కుమారులు కనుకొండ గౌతమ్ రెడ్డి,విక్రమ్ రెడ్డిలను ప్రత్యేకంగా హైస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులుఅభినందించారు. కురవంక సర్ప ంచ్పసుపు లేటి చలపతి,వైస్ ఎంపీపీ కరీం, హెచ్ఎం శ్రీనివాసులు, హైస్కూల్ అభివృద్ధి కమిటీచైర్మన్‌శివకుమార్,మాజీఉపసర్పంచ్సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## నేడే ఉపాధి హామీ సామాజిక తనిఖీ

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలం 19వ విడత సామాజిక తనిఖీ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ పనుల పైన బహిరంగ సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ నూర్జహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రాజేంద్రనాథెడ్డి, ఎంపిడిఓ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రైతులు, ఉపాధి కూలీలు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయత్ రాజ్ సిబ్బంది, వెలుగు సిబ్బంది,మహిళా సంఘ సభ్యులు, హౌసింగ్ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్, మండల అధికారులు, హాజరుకావాలన్నారు.మండలంలోని12పంచాయతీల 01.4. 2023నుంచి 31.3.2024817.1.202529.1.2025పనులపై 30.1. 2025 ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ సమావేశం జరుగుతుందని తెలిపారు.